St 1 Year Happy Work Anniversary.

షణ్ముఖ
RNI : APTEL / 2023 / 89152
SHANMUKHAVELUGU

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు    తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 246 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ మంగళవారం 05 ఆగస్టు 2025 పేజీలు 8 : వెల 3/–ఒంగోలు

VOLUME : 02 ISSUE : 246 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Tuesday 05 August 2025 PAGES : 8 PRICE : 3/-

## పీపుల్, విజన్, నేచర్, టెక్నాలజీ అంశాలకు పాలనలో ప్రాధాన్యత

- రాష్ట్ర స్థూల ఉత్పత్తిపై సీఎం చంద్రబాబు సమీక్ష
- 2029 నాటికి తలసరి ఆదాయం రూ. 5.42 లక్షలకు పెంచాలని లక్ష్యం
- ప్రతి ప్రభుత్వ శాఖకు పనితీరును కొలిచే ఇండికేటర్లు తప్పనిసరి
- ఉత్పత్తులకు విలువ జోడించడం ద్వారానే జీఎస్డీపీ వృద్ధి సాధ్యం
- ప్రజలకు నాణ్యమైన జీవన ప్రమాణాల కల్పనే ప్రభుత్వ ధ్యేయం



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 04)

పీపుల్ (ప్రజలు), విజన్ (దార్శనికత), నేచర్ (ప్రకృతి), టెక్నాలజీ (సాంకేతికత)... అనే నాలుగు అంశాలకు ప్రాధాన్యత ఇస్తూ పాలన సాగిస్తేనే అత్యుత్తమ ఫలితాలు సాధించగలమని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యంగా ప్రభుత్వ ప్రణాళికలు ఉండాలని ఆయన అధికారులకు దిశానిర్దేశం చేశారు. సోమవారం సచివాలయంలో రాష్ట్ర స్థూల ఉత్పత్తి (జీఎస్డీపీ), కీలక పనితీరు సూచికలపై

## విషపూరిత మద్యంతో ప్రజల ప్రాణాలు తీశారు




(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 04)

మద్యం కుంభకోణంలో కొల్లగొట్టిన సొత్తును దాచిపెట్టిన డెన్‌లు, డంప్‌ల దృశ్యాలు చూస్తుంటే.. వైకాపా ప్రభుత్వ హయాంలో ప్రజల ప్రాణాలను పణంగా పెట్టి ఎన్ని వేల కోట్ల రూపాయలు దోచుకున్నారో కళ్లముందు కనిపిస్తోందని మంత్రి కొలుసు పార్థసారథి పేర్కొన్నారు. ఇలా లూటీ చేసిన డబ్బుతో ఈ మద్యం ముఠా టన్నులకొద్దీ బంగారం కొనడంతోపాటు విదేశాల్లో మైనింగ్ వ్యాపారం చేసిందని, దుబాయ్‌లో డొల్ల కంపెనీలు ఏర్పాటుచేసుకుందని ఆరోపించారు. ఈ ముడుపుల సొమ్మునే గత సార్వత్రిక ఎన్నికల్లో వైకాపా అభ్యర్థులకు పంపిణీ చేసి.... అడ్డదారుల్లో గెలిచేందుకు విశ్వప్రయత్నాలు చేసిందన్నారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకర్లతో మాట్లాడారు.

మద్యపాన నిషేధం అమలు చేస్తామంటూ అధికారంలోకి వచ్చిన వైకాపా.. ఆ హామీని అడ్డం పెట్టుకుని కనీవినీ ఎరుగని రీతిలో మద్యం కుంభకోణానికి పాల్పడి రూ.వేల కోట్లు దోచుకుంది. ముడుపుల కోసం ఊరూపేరూ లేని 'జే' బ్రాండ్లు అమ్మి.. ప్రజల ధన, మాన, ప్రాణాలతో చెలగాటమాడింది. వైకాపా హయాంలోని ఐదేళ్లలో 'జే' బ్రాండ్లు తాగడం వల్ల 30వేల మంది చనిపోయినట్లు సర్వేల్లో వెల్లడైంది. ఇంతటి దారుణాలు గతంలో ఏ ప్రభుత్వ హయాంలోనూ జరగలేదు.

మద్యం ధరలు పెంచి.. వినియోగదారులపై తీవ్ర ఆర్థికభారం

## ఆంక్షలు.. అణు జలాంతర్గాములు భారత్, రష్యాలపై ఒత్తిడికి అమెరికా విశ్వయత్నం



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఆగస్టు 04)

ఉక్రెయిన్ యుద్ధం ముగింపు వాగ్దానం విషయంలో పుతిన్ వద్ద ట్రంప్ పప్పులు ఉడక్కపోవడంతో.. అమెరికా అక్కసు బయటపెడుతోంది. నయానో భయానో మాస్కోపై ఒత్తిడి తీసుకొచ్చేందుకు తీవ్రంగా యత్నిస్తోంది. దీనిలోభాగంగా ఇప్పటికే రష్యా సెక్యూరిటీ కౌన్సిల్ డిప్యూటీ ఛైర్మన్ దిమిత్రి మెద్వెదేవ్‌తో సోషల్ మీడియాలో వాగ్వాదం హద్దులు దాటింది. దీంతో రష్యా మాజీ అధ్యక్షుడైన మెద్వెదేవ్ 'డెడ్‌హ్యాండ్' ఆయుధ వ్యవస్థను గుర్తుంచుకోవాలని ట్రంప్‌ను నేరుగా హెచ్చరించారు. ఈ పరిణామంతో ఉలిక్కిపడిన అమెరికా.. రెండు అణు

## రాష్ట్రపతితో ప్రధాని, హోంమంత్రి వరుస భేటీలు..

జమ్ము కశ్మీర్ కోసమా?
రాష్ట్రపతితో గంటల వ్యవధిలో భేటీ అయిన ప్రధాని, హోంమంత్రి
జమ్ము కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ కోసమంటూ ప్రచారం
ఆర్టికల్ 370ను రద్దు చేసి ఆరేళ్ళు



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఆగస్టు 04)

రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వరుసగా సమావేశమయ్యారు. ఆదివారం గంటల వ్యవధిలోనే వీరు రాష్ట్రపతితో భేటీ అయ్యారు. ఈ వరుస సమావేశాలపై అధికారిక ప్రకటన వెలువడనప్పటికీ, పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

జమ్ము కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరణ కోసమే ఈ భేటీలు జరిగాయని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం జరుగుతోంది. ఆర్టికల్ 370 రద్దు చేసి ఆరేళ్లు పూర్తవుతున్న నేపథ్యంలో ఈ సమావేశాలు ప్రాధాన్యతను సంతరించుకున్నాయి.

బ్రిటన్, మాల్దీవుల పర్యటన తర్వాత రాష్ట్రపతిని ప్రధాని నరేంద్ర మోదీ కలవడం ఇదే మొదటిసారి. ఆ తర్వాత కొన్ని గంటలకు రాష్ట్రపతితో అమిత్ షా సమావేశమయ్యారు. హోంమంత్రి ఆ తర్వాత జమ్ము కశ్మీర్ నేతలను కలిశారు. జమ్ము కశ్మీర్‌కు ప్రత్యేక హోదాను కల్పించే ఆర్టికల్ 370ని కేంద్రం 2019 ఆగస్టు 5న రద్దు చేసింది.రాష్ట్రాన్ని రెండు కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజించింది. అదే ఆగస్టు 5కు రెండు రోజుల ముందు కీలక భేటీలు జరగడం గమనార్హం. కచ్చితమైన గడువును నిర్దేశించనప్పటికీ, రాష్ట్ర హోదా పునరుద్ధరణకు పలుమార్లు ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా హామీ ఇచ్చారు.

## ప్రతి భారతీయుడి ప్రశ్నలకు మోదీ ప్రభుత్వం సమాధానం అదే

జైరామ్ రమేశ్ విమర్శలు
తిరస్కరించు, దృష్టి మరల్చు, అబద్ధం చెప్పు, సమర్థించు అనే విధానం అనుసరిస్తోందని ఎద్దేవా
మన సైనికులు దేశం కోసం వీరోచితంగా పోరాడి ప్రాణాలను త్యాగం చేశారన్న రమేశ్
చైనా మన భూభాగంలోకి చొరబడలేదని ప్రధాని క్లీన్ చిట్ ఇచ్చారని ఆరోపణ



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఆగస్టు 04)

దేశభక్తి కలిగిన ప్రతి భారతీయుడు అనేక ప్రశ్నలు లేవనెత్తినప్పటికీ, సమాధానాలు ఇవ్వడానికి బదులు, మోదీ ప్రభుత్వం గత ఐదేళ్లుగా 'తిరస్కరించు, దృష్టి మరల్చు, అబద్ధం చెప్పు, సమర్థించు' అనే విధానాన్ని అనుసరిస్తోందని కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ విమర్శించారు. 2020లో గాల్వాన్ లోయలో మన సైనికులు దేశం కోసం వీరోచితంగా పోరాడి ప్రాణాలను త్యాగం చేశారని ఆయన అన్నారు. కానీ ఆ తర్వాత మాట్లాడిన ప్రధానమంత్రి, చైనా

## రామాయపట్నం బీపీసీఎల్ రిఫైనరీ ఏర్పాటును వేగవంతం చేయాలి

(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 04)

కేంద్ర పెట్రోలియం, సహజవాయువుల శాఖ మంత్రి హర్దీప్‌సింగ్ పురిని తెదేపా ఎంపీల బృందం కలిసింది. ఏపీలో పెట్రోలియం, గ్యాస్ సంబంధిత ప్రాజెక్టులపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని కేంద్రమంత్రిని ఎంపీలు కోరారు.

## అమెరికాలో పెట్టుబడులకు భారతీయులు సై..

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,ఆగస్టు 04)

అగ్రరాజ్యం అమెరికాలో పెట్టుబడులు పెట్టేందుకు భారతీయులు బాగా ఆసక్తి చూపుతున్నారు. ఉద్యోగాలకు అవసరమైన హెచ్1బీ వీసాలు రావడం కష్టంగా మారినా.. వ్యాపారానికి అవసరమైన ఈబీ–5 వీసాలకు మాత్రం డిమాండ్ తగ్గలేదని డేటా చెబుతోంది. త్వరలో వీటిని ట్రంప్ ప్రకటించిన గోల్డ్‌కార్డులతో భర్తీ చేయనున్న విషయం తెలిసిందే. తాజాగా ఈబీ–5 దరఖాస్తులకు సంబంధించిన డేటాను పరిశీలిస్తే.. గతంలో ఎన్నడూ లేనంతగా భారతీయులు దీనికోసం ఏడాది వ్యవధిలో దరఖాస్తు చేసుకొన్నట్లు అర్థమవుతుంది. గతేడాది ఏప్రిల్ 2024 నుంచి భారతీయుల్లో దీనికి ఆదరణ పెరిగింది. యునైటెడ్ స్టేట్స్ ఇమిగ్రేషన్ ఫండ్ డేటా "2025 ఆర్థిక సంవత్సరం (అక్టోబర్ 2024 నుంచి జనవరి 2025)లో భారతీయుల నుంచి 1,200కు పైగా ఐ–526ఈ పిటిషన్లు వచ్చాయి" అని యూఎస్ఐఎఫ్ సీఎంవో నికోలస్ మాస్ట్రోన్నీ–3 పేర్కొన్నారు. ఇతర రకం వీసాల జారీలో పెద్దసంఖ్యలో బ్యాక్‌లాగ్ ఉండటంతో ఈబీ–5కు డిమాండ్ పెరిగిందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా హెచ్1బీ, గ్రీన్‌కార్డ్‌ల జారీ కష్టంగా మారడం కూడా దీనికి కారణమైంది. ఇప్పటివరకు ఇమిగ్రేషన్ సంస్థ వద్ద దాదాపు 1.1 కోట్ల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈనేపథ్యంలో




## జగన్ ఐదేళ్లు.. స్కామ్‌ల కోసమే స్కీమ్‌లు పెట్టారు: మంత్రి గొట్టిపాటి



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 04)

జగన్ ఐదేళ్లు.. స్కామ్‌ల కోసమే స్కీమ్‌లు పెట్టారని మంత్రి గొట్టిపాటి రవికుమార్ విమర్శించారు. ప్రకాశం జిల్లాల్లో మంత్రి డీబీవీ స్వామితో కలిసి ఆయన పర్యటించారు. కంభం, గిద్దలూరులో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సీసీ రోడ్ల నిర్మాణం, విద్యుత్ సబ్‌స్టేషన్ల ఏర్పాటు పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ..

## వైఎస్ షర్మిలపై పార్టీ అధిష్ఠానానికి ఎలాంటి ఫిర్యాదు చేయలేదు: కిల్లి కృపారాణి

పీసీసీ చీఫ్ మార్పుపై అనుమానాలు వద్దన్న కృపారాణి
షర్మిల వర్కింగ్ స్టైల్ ఆమెదని వ్యాఖ్య
పీవోకేను భారత్ ఎందుకు స్వాధీనం చేసుకోలేకపోయిందని ప్రశ్న



(షణ్ముఖ వెలుగు, అమరావతి,ఆగస్టు 04)

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ చీఫ్ మార్పు అంశం గురించి ఆ పార్టీ నేత, కేంద్ర మాజీ మంత్రి కిల్లి కృపారాణి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. పీసీపీ చీఫ్ మార్పుపై ఎలాంటి అనుమానాలు వద్దని ఆమె అన్నారు. ప్రస్తుత పీసీసీ చీఫ్ షర్మిలపై పార్టీ అధిష్ఠానానికి ఎలాంటి ఫిర్యాదు

## పుట్టిన బిడ్డకు అరగంటలోపు తల్లిపాలు తాగించాలి

### ఐసిడిఎస్ సూపర్‌వైజర్ ఎంవిఎస్ పార్వతి






(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 4)

ప్రపంచ తల్లిపాల వారోత్సవాలలో భాగంగా సోమవారం మండలంలోని చిన అలవలపాడు అంగనవాడి కేంద్రం నందు ఐసిడిఎస్ సూపర్ వైజర్ ఎంవిఎస్ పార్వతి ఆధ్వర్యంలో గర్భవతులు, బాలింతలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పార్వతి మాట్లాడుతూ పుట్టిన బిడ్డకు అరగంటలోపే తల్లి ముర్రుపాలు తాగించాలని అవి తొలి టీకా లాంటివని అందులో ఉండే ఇమ్యునో గ్లోబిన్లు బిడ్డ రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయని, ఇన్ఫెక్షన్ల నుండి కాపాడతాయని, బిడ్డ శారీరక ,మానసిక ఎదుగుదలకు అవసరమైన పోషకాలన్నీ ఉన్నాయని, ఆరు నెలల వరకు తల్లిపాలే రోజుకు 8 నుండి పది సార్లు ఇవ్వాలని ,తరువాత అనుబంధ పోషకాహారంతో రెండు సంవత్సరముల వరకు ఇవ్వాలన్నారు. తల్లిపాలు ఇవ్వడం వల్ల గర్భాశయ, రొమ్ము క్యాన్సర్, మధుమేహం వంటి వ్యాధులబారిన పడకుండా కాపాడతాయని, తల్లి పాలు ఇచ్చే సమయంలో విడుదలయ్యే ఆక్సిటోసిన్ హార్మోన్ గర్భాశయం సంకోసించడంలోనూ, ప్రసవానంతర రక్తస్రావాన్ని తగ్గిస్తుందని, డిప్రెషన్ బాధ నుండి తొలగిస్తుందని అన్నారు. తల్లిపాలు ఇవ్వకపోవడం వల్ల వివిధ జబ్బులతో ఏటా లక్ష మంది పిల్లలు చనిపోతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికలో వెల్లడైందని తప్పనిసరిగా బిడ్డలకు తల్లిపాలు ఇచ్చి బిడ్డల భవిష్యత్తును కాపాడాలని అన్నారు. అనంతరం గ్రామంలో తల్లిపాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ ర్యాలీ నిర్వహించిరి. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయురాలు పి. అనురాధ అంగన్వాడీ కార్యకర్తలు ఎం. జ్యోతి ,కళ్యాణి గ్రామంలోని గర్భవతులు, బాలింతలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బస్టాండ్‌లో ఉచిత శానిటరీ నాప్‌కిన్‌లు

### స్వచ్ఛత - గౌరవం - ఆరోగ్యం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 4)

మహిళల ఆరోగ్య హక్కును పరిరక్షించే దిశగా గుడ్ హెల్ప్ ఫౌండేషన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ సంయుక్తంగా ఓ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టాయి. సోమవారం కనిగిరి బస్టాండ్‌లో ప్రయాణిస్తున్న మహిళలకు అత్యవసర పరిస్థితిలో ఉచిత శానిటరీ నాప్‌కిన్లు అందించే సేవను కనిగిరి మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్, డిఎల్‌డిఓ శ్రీనివాసరెడ్డి, డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం ప్రారంభించారు.చైర్మన్, డి ఎల్ డి ఓ లు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం గ్రామీణ, పట్టణ ప్రాంత మహిళలకు మర్యాదతో కూడిన ఆరోగ్య సంరక్షణను అందించడమేనని శారీరక పరిశుభ్రతను ప్రోత్సహిస్తూ,మహిళలు ఏ సందర్భంలోనైనా సులభంగా శానిటరీ నాప్‌కిన్లు పొందేందుకు ఈ సౌకర్యం ఏర్పాటు చేసి మహిళల ఆరోగ్య హక్కును కాపాడుతున్నందుకు గుడ్ హెల్ప్ ఫౌండేషన్ సేవలు మరువలేనివి అని అన్నారు. ఈ సందర్భంగా గుడ్ హెల్ప్ ఫౌండేషన్ చైర్మన్ మంద్రు ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ మహిళల ఆత్మగౌరవం కాపాడే దిశగా మా ఈ చిన్న ప్రయత్నం సమాజానికి ప్రేరణ కలిగించాలాని తెలిపారు. డిపో మేనేజర్ మహమ్మద్ సయనా బేగం మాట్లాడుతూ బస్టాండ్ మహిళలకు సురక్షితమైన, పరిశుభ్రమైన స్థలంగా మారాలన్నదే మా ఆశయం అని అత్యవసర పరిస్థితిలో మహిళా ప్రయాణికులు డిపోలో అందుబాటులో ఉన్న ఉచిత శానిటరీ నాప్కిన్ వాడుకోవచ్చునని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక ప్రజాప్రతినిధులు,గుడ్ హెల్ప్ రమేష్ బాబు, అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## రామాయపట్నం బీపీసీఎల్ రిఫైనరీ ఏర్పాటును వేగవంతం చేయాలి

రామాయపట్నం బీపీసీఎల్ రిఫైనరీ ఏర్పాటు ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఓఎన్‌జీసీ జాక్-అప్ రిగ్ కాంట్రాక్టు కోసం హిందుస్థాన్ షిప్‌యార్డ్‌ను పరిగణనలోకి తీసుకోవాలని ఎంపీలు కోరారు. పీఎం ఉజ్వల యోజన కింద 65.40లక్షల దీపం లబ్ధిదారులకు ప్రయోజనాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.

## ప్రతి భారతీయుడి ప్రశ్నలకు మోదీ ప్రభుత్వం సమాధానం అదే

మన భూభాగంలోకి చొరబడలేదంటూ క్లీన్ చిట్ ఇచ్చారని ఆరోపించారు.జవాబుదారీతనం నుంచి తప్పించుకోవడానికి మోదీ ప్రభుత్వం ఎలాంటి పరిస్థితినైనా సృష్టించగలదని జైరామ్ రమేశ్ మండిపడ్డారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు చైనా బహిరంగ మద్దతు ప్రకటించినప్పటికీ మోదీ నుంచి ఎటువంటి స్పందన లేదని ఆరోపించారు. చైనా మన భూభాగాన్ని ఆక్రమించిందని రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసిన కొన్ని గంటల తర్వాత జైరామ్ రమేశ్ ఈ వ్యాఖ్యలు చేశారు.

## జగన్ ఐదేళ్లు.. స్కామ్‌ల కోసమే స్కీమ్‌లు పెట్టారు : మంత్రి గొట్టిపాట

గత ప్రభుత్వంలో నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలు తీశారన్నారు. తన స్వార్థం కోసం ప్రజల ప్రాణాలతో జగన్ చెలగాటమాడారని మండిపడ్డారు.

జగన్ అండ్ కో.. లిక్కర్ స్కామ్‌లో అడ్డంగా దొరికిపోయిన దొంగలు అని మంత్రి డీబీవీ స్వామి ఆరోపించారు. పేదల కష్టాన్ని కరెన్సీ కట్టలుగా మార్చుకుని డెన్‌లలో దాచుకున్నారన్నారు. తప్పు చేసిన వారెవరూ చట్టం నుంచి తప్పించుకోలేరని హెచ్చరించారు.

## వైఎస్ షర్మిలపై పార్టీ అధిష్ఠానానికి ఎలాంటి ఫిర్యాదు చేయలేదు: కిల్లి కృపారాణి

చేయలేదని చెప్పారు. అయినా షర్మిల వర్కింగ్ స్టైల్ షర్మిలదేనని అన్నారు.

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు సహాయంతో కేంద్ర ప్రభుత్వం నడుస్తోందని... అయినా, రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్రంపై చంద్రబాబు ఒత్తిడి తీసుకురావడం లేదని విమర్శించారు. ఆపరేషన్ సిందూర్ ను అర్ధాంతరంగా ఎందుకు ఆపేశారని అడిగితే... కేంద్ర ప్రభుత్వం నుంచి సరైన సమాధానం లేదని ఎద్దేవా చేశారు. 2014 నుంచి కేంద్రంలో బీజేపీ అధికారంలో ఉందని... పీవోకేను ఎందుకు స్వాధీనం చేసుకోలేకపోయిందని ప్రశ్నించారు.

నెహ్రూ, ఇందిరాగాంధీ, రాహుల్ గాంధీల గురించి మాట్లాడే అర్హత బీజేపీకి లేదని అన్నారు. రాజా హరిసింగ్ సమయంలోనే శ్రీనగర్ కు పాక్ దళాలు వచ్చాయని... అప్పుడు నెహ్రూ సహాయాన్ని హరిసింగ్ కోరారని చెప్పారు. ఐక్యరాజ్యసమితి ఆదేశం మేరకే ఎల్వోసీ ఏర్పాటయిందని తెలిపారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ కు మద్దతిస్తే... ఆయన సుంకాల పేరుతో భారత్ ను బాదేస్తున్నారని విమర్శించారు.

## ఆంక్షలు.. అణు జలాంతర్గాములు భారత్, రష్యాలపై ఒత్తిడికి అమెరికా విశ్వయత్నం

జలాంతర్గాములను రష్యాకు అత్యంత సమీపంలో మోహరించినట్లు ప్రకటించారు.

తాజాగా ఈ అంశంపై ట్రంప్ మాట్లాడుతూ తమ అణు జలాంతర్గాములు తగినచోటే మోహరించి సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ అంశంపై మాట్లాడేందుకు పెంటగాన్, అమెరికా నౌకాదళం నిరాకరించాయి.

**'డెడ్‌హ్యాండ్'.. క్రెమ్లిన్ అణు బ్రహ్మాస్త్రం..!**

రష్యా అణుజలాంతర్గామి స్థావరం దెబ్బతిందా..?

జులై 30న రష్యాలో తూర్పు ప్రాంతంలో 8.8 తీవ్రతతో వచ్చిన భారీ భూకంపం కారణంగా రైబాచై నౌకాదళ స్థావరం తీవ్రంగా దెబ్బతిన్నట్లు పశ్చిమదేశాల పత్రికలు వెల్లడించాయి. దీనిలో మాస్కో పసిఫిక్ దళానికి చెందిన అణు సబ్‌మెరైన్లు ఉంటాయి. వీటిల్లో కొన్ని చెల్లాచెదురైనట్లు అంబ్రా ఉపగ్రహ చిత్రాలు చెబుతున్నాయి. ఇక్కడ బోరై శ్రేణి, సోవియట్ కాలం నాటి డెల్టా జలాంతర్గాములను నిలిపినట్లు ది టెలిగ్రాఫ్ పత్రిక కథనంలో పేర్కొంది. ఇవి అమెరికా వైపు మోహరించడానికి అనువుగా ఉంటాయని వెల్లడించింది. మాస్కో జలాంతర్గాముల పరిస్థితిపై నీలినీడలు కమ్ముకున్న ఈ సమయంలో అమెరికా సబ్‌మెరైన్లను మోహరించడం గమనార్హం.

**ఆ యుద్ధానికి భారత్ సాయం: ట్రంప్ సలహాదారు**

ట్రంప్ కార్యవర్గంలో శక్తిమంతమైన సహాయకుల్లో ఒకరైన డిప్యూటీ చీఫ్ ఆఫ్ స్టాఫ్ స్టీఫెన్ మిల్లర్ భారత్‌పై తీవ్ర ఆరోపణలు చేశారు. కీవ్‌పై మాస్కో చేస్తున్న యుద్ధానికి భారత్ పరోక్షంగా నిధులు సమకూరుస్తోందన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు ఆపాలని ట్రంప్ న్యూదిల్లీపై ఒత్తిడి చేస్తున్నవేళ ఈ కామెంట్స్ రావడం గమనార్హం. మిల్లర్ మాట్లాడుతూ భారత్ ఈ కొనుగోళ్లను ఆపేస్తుందని ట్రంప్ బలంగా విశ్వసిస్తున్నారని చెప్పారు. చైనాతో కలిసి భారత్ మాస్కో నుంచి కొనుగోలు చేస్తున్న చమురు మొత్తం చూస్తే ప్రజలు షాకవుతారన్నారు. అది ఆశ్చర్యకరమైన వాస్తవమన్నారు. అదే సమయంలో భారత ప్రధాని మోదీతో ట్రంప్‌నకు అద్భుతమైన స్నేహబంధం ఉందన్నారు.

## పీపుల్, విజన్, నేచర్, టెక్నాలజీ అంశాలకు పాలనలో ప్రాధాన్యత

(కీ పెర్ఫార్మెన్స్ ఇండికేటర్స్) ప్రణాళికా శాఖ సహా పలువురు ఉన్నతాధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు.ఈ సమావేశంలో చంద్రబాబు మాట్లాడుతూ, "ప్రజలనే కేంద్రంగా చేసుకొని, భవిష్యత్ విజన్‌తో స్వల్ప, మధ్య, దీర్ఘకాలిక లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. పర్యావరణానికి హాని కలగకుండా, టెక్నాలజీని సమర్థవంతంగా వినియోగించుకుంటూ పాలన సాగించాలి. ఈ నాలుగు సూత్రాలను సమన్వయం చేసుకుంటూ పనిచేస్తే అద్భుతమైన ఫలితాలు వస్తాయి" అని పేర్కొన్నారు.

**ఆగస్టు 15 నుంచి 700 సేవలు ఆన్‌లైన్**

రానున్న ఆగస్టు 15వ తేదీ నుంచి 700 రకాల ప్రభుత్వ సేవలను ఆన్‌లైన్‌లో అందుబాటులోకి తీసుకురావాలని సీఎం అధికారులను ఆదేశించారు. పాలనలో పారదర్శకత, వేగాన్ని పెంచేందుకు టెక్నాలజీని గరిష్ఠంగా వాడుకోవాలని సూచించారు. 2029 నాటికి రాష్ట్ర తలసరి ఆదాయాన్ని రూ. 5.42 లక్షలకు చేర్చాలని లక్ష్యంగా నిర్దేశించారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఇది రూ. 3,47,871గా ఉండాలని స్పష్టం చేశారు.

**ప్రతి శాఖకు పనితీరు ఇండికేటర్లు**

ప్రతి ప్రభుత్వ విభాగం తమ పనితీరును కొలిచేందుకు నిర్దిష్ట ఇండికేటర్లను ఏర్పాటు చేసుకోవాలని చంద్రబాబు ఆదేశించారు. నీతి ఆయోగ్ తరహాలో రాష్ట్ర ప్రణాళికా విభాగం అన్ని శాఖలను ముందుకు నడిపించాలన్నారు. "రాష్ట్ర స్థూల ఉత్పత్తి పెరిగితేనే ప్రజలకు సంక్షేమం, అభివృద్ధిని అందించగలం. వ్యవసాయం, మైనింగ్ వంటి రంగాల్లో ఉత్పత్తులకు విలువ జోడింపుపై (వాల్యూ ఎడిషన్) దృష్టి సారించాలి" అని ఆయన సూచించారు. ప్రస్తుతం ఉద్యానవన పంటల ద్వారా రూ. 1,26,098 కోట్లు, ఆక్వా ద్వారా రూ. 1.12 లక్షల కోట్ల జీవీఏ వస్తున్నట్లు అధికారులు సీఎంకు వివరించారు.

మనకు మనమే తెలివైన వాళ్లమని అనుకుంటే ఎలా?

"కేవలం 60 లక్షల జనాభా, పరిమితమైన వనరులతో సింగపూర్ దేశం అంతర్జాతీయంగా విజయాలు సాధిస్తోంది. భారత్ లో 140 కోట్లకు పైగా జనాభా, అపారమైన వనరులతో చాలా విజయాలు సాధించే అవకాశం ఉంది. బయటి ప్రపంచం చూడకుండా మనకు మనమే తెలివైన వాళ్లని భావించుకోవడం సరికాదు. ఆర్టీజీఎస్ ద్వారా వచ్చే సమాచారాన్ని క్రోడీకరిస్తే అది అతిపెద్ద సంపద అవుతుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా ఆ సమాచారాన్ని విశ్లేషించి వినియోగించుకుని ప్రభుత్వ శాఖల సామర్థ్యాన్ని పెంచుకునే అవకాశముంది. అలాగే ప్రతీ త్రైమాసికానికీ సాధిస్తున్న పురోగతిపై ప్రభుత్వ శాఖలు సమీక్షించుకోవాలి" అని సీఎం చంద్రబాబు సూచించారు.

కుటుంబాన్ని ఒక యూనిట్‌గా తీసుకొని వారి ఆర్థిక, ఆరోగ్య వివరాలను నమోదు చేయాలని, ప్రభుత్వ పథకాలతో పాటు వారి ఆదాయం పెరిగేలా చూడాలని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ సమీక్షలో మంత్రి పయ్యావుల కేశవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. విజయానంద్, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## అమెరికాలో పెట్టుబడులకు భారతీయులు సై..

వేగంగా లభించే ఈబీ-5ను అమెరికా శాశ్వత నివాసానికి మార్గంగా ఎంచుకొన్నారు. వాషింగ్టన్ కేంద్రంగా పనిచేసే 'ఇన్వెస్ట్ ఇన్ ది యూఎస్ఏ' సంస్థ డేటా ప్రకారం 2024 ఆర్థిక సంవత్సరంలో భారతీయులకు 1,428 ఈబీ-5 వీసాలను జారీ చేశారు. అంతకుముందు ఏడాది ఈ సంఖ్య కేవలం 815 మాత్రమే.

**మరింత కఠినంగా గ్రీన్‌కార్డ్..**

అమెరికాలో గ్రీన్‌కార్డ్ కోసం అక్కడి ప్రభుత్వం నిబంధనలు మరింత కఠినతరం చేసింది. తాజాగా యూఎస్ సిటిజన్‌షిప్ అండ్ ఇమిగ్రేషన్ సర్వీసెస్ వీటిని ప్రకటించింది. కుటుంబసభ్యులకు జారీ చేసే ఇమిగ్రెంట్ వీసాలకు కూడా స్క్రీనింగ్, వెట్టింగ్ ప్రక్రియను కఠినతరం చేసింది. అనర్హమైన అప్లికేషన్లు తొలగించేందుకు దీనిని చేపట్టినట్లు ప్రకటించింది.

యూఎస్‌సీఐఎస్ సంస్థ మరింత పకడ్బందీగా అర్హమైన వివాహాలను, సరైన కుటుంబసంబంధాలను గుర్తించేందుకు ఇది ఉపయోగపడుతుందని వెల్లడించింది. దీంతోపాటు అవసరమైన చట్టాలను పాటిస్తున్నారని ధ్రువీకరించుకొనేందుకు ఇది అవసరమని భావించారు. ఇక జాతీయ భద్రతకు ఇబ్బందిలేకుండా ఇబ్బందికర వ్యక్తులను గుర్తించేందుకు కూడా ఇది ఉపయోగపడనుంది. కొత్త నిబంధనలు ఆగస్టు 1 నుంచి అమల్లోకి వచ్చాయి. వీటిని పెండింగ్‌లో ఉన్న, కొత్తగా దరఖాస్తు చేసుకొన్న వాటికి వర్తింపజేయనున్నారు.

నకిలీ వివాహాలు చేసుకొని అమెరికాలోకి ప్రవేశించే వారిని అరికట్టడం కూడా దీని లక్ష్యం. ఇకనుంచి వివాహాలకు సంబంధించి అధికారులకు మరింత సమాచారం ఇవ్వాల్సి ఉంటుంది. వీటిల్లో జాయింట్ ఫైనాన్షియల్ స్టేట్‌మెంట్, ఫొటోగ్రాఫ్, మిత్రులు, బంధువుల నుంచి అభినందన పత్రాలు వంటివి ఉన్నాయి. దీంతోపాటు వీసా దరఖాస్తుదారులు వ్యక్తిగతంగా ఇంటర్వ్యూకు హాజరుకావాలి. స్పాన్సర్ గతంలో ఎవరికైనా స్పౌస్‌ల వీసాలు జారీ చేసినా.. ఇమిగ్రేషన్ రికార్డుల్లో తేడాలు ఉన్నా వాటిని యూఎస్‌సీఐఎస్ మరింత లోతుగా దర్యాప్తు చేపడుతుంది.

## వ్యాధినిరోధిక టీకాల కార్యక్రమంపై శిక్షణ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 4)

సోమవారం సర్వజన ఆసుపత్రి ఒంగోలు నందు జిల్లాలో పనిచేయుచున్న పట్టణ, ప్రాథమిక ఆరోగ్యశాఖ వైద్యాధికారులకు వ్యాధినిరోధిక టీకాల కార్యక్రమంపై శిక్షణ కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ టి.వెంకటేశ్వర్లు మాట్లాడుతూ గర్భిణీస్త్రీ నమోదు అయినప్పటి నుంది ఆమెకు ఇవ్వవలసిన రెండు విడతల వ్యాధినిరోధిక టీకాలను క్రమం తప్పకుండా ఇచ్చి, అనంతరం అన్నిసేవలను యమ్.సి.పి. కార్డు నందు నమోదు చేయవలని తెలిపారు. అదేవిధంగా పుట్టిన పిల్లల నుంచి ఐదు సంవత్సరముల పిల్లకు ఇవ్వవలసిన అన్ని వ్యాధినిరోధిక టీకాలను ఇవ్వవలసినదిగా తెలిపారు. పట్టణ, ప్రాథమిక ఆరోగ్యశాఖ వైద్యాధికారులు ప్రతి రోజు వ్యాధినిరోధిక టీకాల స్టాక్ , ఐ.యల్.ఆర్. రూమును జాగత్తగా పరిశీలించి అన్ని వివరములను స్టాక్ బుక్ , టెంపరేచర్ రికార్డ్ బుక్‌లో ఆమోదం చేయాలని తెలిపారు. ఏ ఒక్క బిడ్డకి కానీ తల్లికి కానీ ఇవ్వవలసిన వ్యాధినిరోధిక టీలు ఇవ్వనిచో అతివారిపై తగిన చర్యలు తీసుకొనబడునని తెలిపారు. పట్టణ , ప్రాథమిక ఆరోగ్యకేంద్రములకు కేటాయించిన వ్యాధినిరోధిక టీకాల లక్ష్యములను ప్రతినెల సాదించవలనని ఆదేశించారు అవసరమైన అన్ని వివరములను ఆర్.సి.హెచ్ పోర్టల్ నందు నమోదు చేయవలని తెలిపినారు సర్వే లెన్స్ వైద్యాధికారి పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వ్యాధినిరోధిక టీకాల కార్యకరమునకు విధి విధానములను తెలిపారు. కమలశ్రీ జిల్లా ఇమ్మునే జేషన్ అధికారి మాట్లాడుతూ ప్రతి వైద్యాధికారి , పర్యవేక్షకులు ఇమ్మునేజేషన్ సెక్షన్‌లు తనిఖీ చేసి సిబ్బంది వ్యాధినిరోధిక టీకాల కార్యక్రం యొక్క ప్రోటోకాల్‌ను సక్రముగా పాటిస్తున్నారా లేదా అని పరిశీలించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇమ్మ్యూనిసషన్ అధికారి డాక్టర్ కమాలాశ్రీ, డాక్టర్ మాస్ మీడియా అధికారి శ్రీనివాసులు పాల్గొన్నారు.





## జర్నలిస్టుల పెండింగ్ సమస్యలు పరిష్కరించండి

జెసికి ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా కమిటీ వినతి

జర్నలిస్టుల డిమాండ్స్ డే విజయవంతం

4

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు తెలుగు దినపత్రిక
ప్రకాశం

# కులం పేరుతో మోసం చేయొద్దు

- రెడ్డి సామాజికవర్గాన్ని ఉద్దేశించి ఘాటు హెచ్చరికలు విసిరిన
- మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి
- ప్రజా పోరాటాన్ని విస్మరించిన వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వానికి గుణపాఠం చెబుతాం
- మార్కాపురంను జిల్లాగా ఏర్పాటు చేస్తాం
- జిల్లాలో చర్చనీయాంశమైన కందుల వ్యాఖ్యలు





(షణ్ముఖ వెలుగు బ్యూరో, ప్రకాశం, ఆగస్టు 4)

ఒక్క సారిగా ప్రకాశం జిల్లాలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి వ్యాఖ్యలు పెద్ద ఎత్తున చర్చనీయాంశమయ్యాయి. సొంత సామాజిక వర్గమైన రెడ్డి సామాజిక వర్గం పై ఎమ్మెల్యే కందుల చేసిన వ్యాఖ్యలు జిల్లాలో తీవ్ర చర్చకు దారి తీశాయి. మార్కాపురాన్ని జిల్లాగా చేయాలన్న ప్రజల కలను గత ప్రభుత్వాలు నిర్లక్ష్యంగా కొట్టిపారేశాయని, ప్రజల ఆకాంక్షల్ని విస్మరించడం ఎవరూ మర్చిపోవద్దని ఘాటుగా పేర్కొన్నారు. సోమవారం గిద్దలూరు మార్కెట్ యార్డులో జరిగిన గిద్దలూరు, కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్ల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో మంత్రులతో కలిసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన రెడ్డి సామాజికవర్గాన్ని ఉద్దేశించి అసహనం వ్యక్తం చేస్తూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. మార్కాపురం జిల్లాగా చేస్తే ఎవరికైనా నష్టమా? ప్రజల కలను నెరవేర్చడం తప్ప మీ స్వార్థాల్ని గిట్టించలేకపోతుందా? అంటూ వైసీపీ పార్టీ పై ఆయన మండిపడ్డారు. ప్రజల స్వరాన్ని పట్టించుకోకుండా ఏనాడూ పట్టించుకోనట్టుగా వ్యవహరించిన వాళ్లకు, ప్రజల సమస్యల్ని చూడని వాళ్లకు జరిగిన ఎన్నికల్లో ప్రజలు తగిన గుణపాఠం చెప్పారని తెలిపారు.

**"మాది మాట నిలబెట్టే ప్రభుత్వం"**

"మేము అధికారంలోకి వచ్చాం. చెప్పినట్లు చేస్తాం. మార్కాపురంను జిల్లాగా ఏర్పాటు చేస్తాం. పరిశ్రమలు తెస్తాం. ఉపాధి కల్పిస్తాం. అభివృద్ధి మార్గంలో నడిపిస్తాం. మేము మాయ మాటలు చెప్పే వారు కాదు. మా మాటే మా ఒట్టు" అని అన్నారు.

**వెలిగొండ మోసం బయటపెట్టిన ఎమ్మెల్యే**

వెలిగొండ ప్రాజెక్టు పూర్తయిందని గొప్పలు చెప్పినవాళ్ళు, అసలు పూర్తయిందా అనే ప్రశ్నకు సమాధానం చెప్పలేరు. నూటికి నూరుశాతం పూర్తయ్యేదాకా మేము నిద్రపోం. సాగునీరు అందించేది మా ప్రభుత్వమే. ప్రజల చెవుల్లో పూలు పెట్టి మోసం చేసినవాళ్లు ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని తిరుగుతున్నారు?" అని ఎమ్మెల్యే నిలదీశారు.

**కులం పిచ్చి కూడు పెట్టదు....**

"కులాల పేరుతో మోసాలు చేయడం ఆపండి. ప్రజలు మోసపోవడం ఆపండి. కులం కూతలు నిండిన రాజకీయాల వల్ల చివరికి నష్టపోయేది మన ప్రజలే. మీకు కులం అవసరమా? లేక భవిష్యత్తు అభివృద్ధి అవసరమా? దీని మీద ఆలోచించండి" అంటూ గట్టి హెచ్చరికలు జారీ చేశారు. "ఒక నాయకుడు ఇటీవల కోటిన్నర పోగొట్టుకున్నానని చెప్పాడు. ఎవరికిచ్చావు ఆ డబ్బు? ఎందుకు ఇచ్చావు? పార్టీ పిచ్చికి అంత విలువెందుకు? అదే డబ్బుతో మద్యం పందేలు నిర్వహించారా?" అంటూ ఆయన ఘాటుగా విమర్శలు గుప్పించారు.

**మేం మోసం చేయలేదు....**

"మేం ఎవరి భూములు లాక్కోలేదు, ఎవరి ఆస్తులు దోచుకోలేదు. మాయ మాటలు చెప్పి అధికారంలోకి రాలేదు. మేము అభివృద్ధి చేస్తామన్న వాగ్దానంతో మీ ముందుకు వచ్చాం. ప్రజలు మాకు విశ్వాసంతో ఓటేశారు. దాన్ని నిజం చేస్తాం" అన్నారు.

**ప్రత్యక్ష ప్రయోజనాలే మా ప్రభుత్వ లక్ష్యం....**

"సూపర్ సిక్స్ పథకంలో మూడుసార్లు గ్యాస్ సిలిండర్లు ఇవ్వడం నిజం కాదా? తల్లికి వందనం ద్వారా కుటుంబంలో ఉన్న ప్రతి సంతానానికి డబ్బులు ఇవ్వడం చూసారుగా? అన్నదాత సుఖీభవలో రూ. 20,000 వంతుగా అందించడం మరిచారా?" అని అడిగారు. "ఆగస్టు 15నుంచి మహిళలకోసం ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభం కానుంది. ఇది మా కృషికి నిదర్శనం" అని అన్నారు.

**"బాబు-లోకేష్ యాత్రలు రాష్ట్రానికి పెట్టుబడులే"**

"నారా చంద్రబాబు నాయుడు, నారా లోకేష్ తండ్రి-కొడుకు కలిసి దేశాలు తిరుగుతూ రాష్ట్రానికి పెట్టుబడులు తెచ్చేందుకు శ్రమిస్తున్నారు. వారి విజన్ వల్లే యువతకు ఉద్యోగాలు, రాష్ట్రానికి అభివృద్ధి కలుగుతోంది. అలాంటి నాయకులను అర్థం చేసుకోలేకపోతే నష్టపోయేది మనమే" అని స్పష్టం చేశారు.

**మోసం చేసినవారికి ప్రజలే గుణపాఠం చెబుతారు...**

ఈ ప్రాంత ప్రజలను మోసం చేసినవాళ్లకు ప్రజలే బుద్ధి చెప్పాలి. కులం పేరుతో తప్పు వైపు నడిపించే నేతలను ఇక సహించకూడదు. మీ మద్దతు అభివృద్ధి చేసే వారికే ఉండాలి. మన పిల్లల భవిష్యత్తు కోసం ఇది అత్యవసరంగా మారింది" అంటూ ఎమ్మెల్యే హితవు పలికారు.

**అభివృద్ధికి మద్దతు తెలపండి...**

"ఇప్పటికైనా ప్రజలు కళ్ళు తెరవాలి. ఎవరు అభివృద్ధికి కృషి చేస్తున్నారు? ఎవరు మోసం చేస్తున్నారు? అన్నదాన్ని అర్థం చేసుకోవాలి. కులం కాదు అభివృద్ధే మార్గం. మాకు సహకరించండి. మన ప్రాంత అభివృద్ధికి మద్దతు తెలపండి" అంటూ కందుల నారాయణరెడ్డి తన ప్రసంగాన్ని ముగించారు.

# నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలు తీశారు

నాసిరకం మద్యంతో భారీ స్కామ్‌కు పాల్పడ్డారు

తన స్వార్థం కోసం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడారు

వందల కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు, అభివృద్ధి పనులు

వేల కోట్లతో పేదలకు పెన్షన్లు, సంక్షేమ పథకాలు

ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



4

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 4)

జగన్ మోహన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో స్కామ్‌ల కోసమే స్కీంలు పెట్టారని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ ఆరోపించారు. గత ప్రభుత్వంలో నాసిరకం మద్యం వల్ల ఎంతోమంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు. మద్యం విషయంలో జగన్ ప్రభుత్వం భారీ స్కామ్‌కు పాల్పడిందని పేర్కొన్నారు. ప్రజల ప్రాణాలను తాకట్టు పెట్టి స్వార్థపూరిత రాజకీయాలు చేశారని ఆక్షేపించారు. ప్రకాశం జిల్లా గిద్దలూరు నియోజకవర్గంలో సోమవారం నాడు మంత్రులు గొట్టిపాటి రవి కుమార్, డోలా బాలవీరాంజనేయస్వామిలు పర్యటించారు.

# దేశంలోనే అత్యధిక సంక్షేమం అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్

ఇచ్చిన మాట ప్రకారం

మార్కాపురం జిల్లా చేస్తాం, వెలిగొండ పూర్తి చేస్తాం

సీఎం చంద్రబాబు నాయుడు

ఈ వయసులోనూ ప్రజల కోసం ఎంతో కష్టపడుతున్నారు

వైసీపీ నేతల కళ్లకు పొరలు కమ్మి ఇష్టానుసారం మాట్లాడుతున్నారు

మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి

(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 4)

దేశంలోనే అత్యధిక సంక్షేమం అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. సోమవారం గిద్దలూరు నియోజకవర్గంలో మంత్రులు డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి, గొట్టిపాటి రవికుమార్ పర్యటించారు. ఈ సందర్భంగా బేస్తవారిపేటలో రూ. 1.83 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు.



ఆ తరువాత కొమరోలు కసినపల్లిలో రూ. 3.60 కోట్లతో నిర్మించనున్న 33/11 కేవీ సబ్ స్టేషన్ కు శంకుస్థాపన చేశారు. అనంతరం రాచర్ల మేడంవారి పల్లెలో రూ. 3.90 కోట్లతో నిర్మించిన 33/11 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్ ను మంత్రులిద్దరూ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రం ప్రభుత్వం అమలు చేయని విధంగా ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు అమలు చేస్తోంది. ఫించన్ రూ. 200 నుంచి రూ. 2 వేలకు పెంచినా, రూ. 2 వేల నుంచి రూ. 4 వేలకు పెంచినా అది టీడీపీ ఘనతే అన్నారు. ఇంట్లో ఎంతమంది విద్యార్థులు ఉన్నా అమ్మఒడి ఇస్తానని చెప్పి జగన్ మోసం చేశాడు, మేము చెప్పిన మాట ప్రకారం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ తల్లికి వందనం ఇచ్చాము. ఆగస్టు 15 నుంచి మహిళలందరికీ ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పిస్తున్నాం. నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి కూడా త్వరలో ఇస్తాం. (తరువాయి 4లో...)

## అర్జీలను సత్వరం పరిష్కారించేలా ప్రత్యేక దృష్టి సారించాలి

**జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలక్రిష్ణ**







**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 4)**

ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్)వేదికలో అందిన అర్జీలను సత్వరం పరిష్కారించేలా ప్రత్యేక దృష్టి సారించాలని జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ అధికారులను ఆదేశించారు. సోమవారం ఒంగోలు కలెక్టరేట్ లోని మీ కోసం సమావేశ మందిరంలో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పిజిఆర్ఎస్) కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ, జిల్లా రెవెన్యు అధికారి చిన ఓబులేసు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు వరకుమార్, శ్రీధర్ రెడ్డి, పార్ధసారధి, మాధురిలతో కలసి పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ గోపాల క్రిష్ణ మాట్లాడుతూ అర్జీల పరిష్కారంలో ఎటువంటిజాప్యానికి తావులేకుండా నాణ్యతతో పరిష్కరించేలా సంబంధిత అధికారులు దృష్టి సారించాలన్నారు.అర్జీదారుని సంతృప్తే ధ్యేయంగా అర్జీల పరిష్కారతీరు వుండాలని స్పష్టం చేశారు. జిల్లా అధికారులు వారి శాఖలకు సంబంధించిన అర్జీలను క్షుణంగా పరిశీలించి తమ సిబ్బందితో నిర్ణీత గడువులోగా త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అర్జీలు రీ-ఓపెన్ కాకుండా పరిష్కార చర్యలు ఉండాలన్నారు. ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి ఫిర్యాదుదారుల సమస్యలను తెలుసుకుని పూర్తిస్థాయిలో పరిష్కరిస్తామని భరోసా కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కురిచేడులో తల్లిపాల వారోత్సవాలు



**(షణ్ముఖ వెలుగు, దర్శి ఇన్‌ఛార్జి, ఆగస్టు 4)**

కురిచేడు నుసుంబజార్ అంగన్‌వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను సోమవారం అంగన్వాడీ కార్యకర్త ఎస్‌కే ఫాతిమా నిర్వహించారు. డిస్టిక్ కోఆర్డినేటర్ వెంకట్రావు మాట్లాడుతూ ప్రతి ఒక్క తల్లి విధిగా తమ బిడ్డలకు తల్లిపాలను అందించాలని తల్లిపాలు బిడ్డల యొక్క హక్కు అని రెండు సంవత్సరాల వరకు తల్లిపాలు అందించాలని తెలియజేశారు. బిడ్డ పుట్టిన మొదటి గంటలోపు వచ్చే ముర్రుపాలు బిడ్డ యొక్క వ్యాధినిరోధక శక్తిని పెంచుతుంది అని వివరించారు. ఆశ వర్కర్ కొండమ్మ మాట్లాడుతూ మొదటి ఆరు నెలల లోపు బిడ్డకు కేవలం తల్లిపాలు మాత్రమే అందించాలి ఎటువంటి డబ్బాపాలు ఇతర ఆహార పదార్థాలు ఏవి తినిపించకూడదని వివరించారు. అంగన్వాడీ కార్యకర్త ఎస్ కె ఫాతిమా మాట్లాడుతూ 6 నెలల నుండి 2 సంవత్సరాల వరకు తల్లిపాలతో పాటు అదనపు పౌష్టికాహారం అందించాలి. ఇది పిల్లల్లో సరైన బుద్ధి వికాసానికి, శారీరక ఎదుగుదలకు ఎంతో అవసరం. ఇలాంటి కార్యక్రమాల ద్వారా మేము ఆశించేది ఒక్కటే. ప్రతి తల్లి తాను ఇచ్చే పాలను గర్వంగా భావించి, తన బిడ్డ ఆరోగ్యంగా ఉండేలా పాలించాలన్నారు. తల్లి పాలంటే శక్తి, ఆరోగ్యం, ప్రేమ ఇవన్నీ కలసిన శుద్ధమైన అహారముఅని, తల్లిపాలు ఇవ్వడం వలన తల్లులకు కూడా రొమ్ము కాన్సర్ రాదని, తల్లిపాలు ఇస్తున్న కొద్ది పాల ఉత్పత్తి మరింత పెరుగుతుందని, తల్లికి బిడ్డకు తల్లిపాల వల్ల అనుబంధం పెరుగుతుందని, తల్లిపాలు బిడ్డకు ఇవ్వడం వల్ల మళ్ళీ గర్భవతి అవ్వటానికి ఎడం ఏర్పడుతందని, ఇన్ని ప్రయోజనాలు తల్లిపాలు ఇవ్వడం వలన తల్లికి చేకూరే ప్రయోజనాలను వివరించింది. అనంతరం తల్లిపాల వారోత్సవాల ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐటీసీ ప్రథమ్ డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ ఎస్ వెంకట్రావు, అంగన్వాడి కార్యకర్తలు ఫాతిమా, ప్రభావతి, ఆషా వర్కర్ యు కొండమ్మ, తల్లులు పాల్గొన్నారు.

# నాసిరకం మద్యంతో ప్రజల ప్రాణాలు తీశారు















ముందుగా రూ.1.33 కోట్లతో కంభంలో, రూ.70 లక్షలతో కందులాపురంలో, రూ.40 లక్షలతో హజరత్ గూడెంలో నిర్మించిన సీసీ రోడ్లను మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. అనంతరం బెస్తవారిపేటలో రూ.1.83 కోట్లతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఆ తరువాత కొమరోలు కసినపల్లిలో రూ.3.60 కోట్లతో నిర్మించనున్న 3311 కేవీ సబ్ స్టేషన్ కు సహచర మంత్రి డీబీవీ స్వామితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం రాచర్ల మేడంవారి పల్లెలో రూ.3.90 కోట్లతో నిర్మించిన 3311 కేవీ విద్యుత్ సబ్ స్టేషన్‌ను మంత్రులు ఇద్దరూ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మీడియాతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన 15 నెలల కాలంలోనే వందల కోట్ల రూపాయిలతో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ గ్రామాల్లో వేల కిలోమీటర్ల మేర రోడ్ల మరమత్తులతో పాటు నూతన రోడ్లను నిర్మించినట్లు తెలిపారు. అదే విధంగా పేదల సంక్షేమమే ప్రధాన ఎజెండాగా పెన్షన్లను లబ్ధిదారులకు అందిస్తున్నామని వెల్లడించారు. రూ.33 వేల కోట్లను పింఛన్ల పంపిణీ కోసమే వెచ్చిస్తున్నామని మంత్రి తెలిపారు. ఎన్నికల హామీల్లో చెప్పిన విధంగా రూ.10వేల కోట్లను తల్లికి వందనం ద్వారా తల్లుల ఖాతాల్లో జమ చేశామని పేర్కొన్నారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న సరే ఆగస్టు 1 నాడు లక్షకు పైగా స్పౌజ్ పెన్షన్లను అందించామని తెలిపారు. అదే విధంగా యర్రగొండపాలెంలో రూ.66 కోట్లతో 220 కేవీ సబ్ స్టేషన్ ను నిర్మిస్తున్నామని చెప్పారు.

### వైసీపీ నేతలు కళ్లున్నా చూడలేని బుద్ధి హీనులు

సీఎం చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి ధ్యేయంగా ప్రజలకు సుపరిపాలన అందిస్తుందని మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలన్నీ ఒక్కక్కటిగా అమలు చేస్తున్నామని చెప్పారు. మార్కాపురాన్ని ప్రత్యేక జిల్లాగా ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వంలో గుండ్లకమ్మ గేట్లను విరగొట్టి ఇసుక అక్రమ రవాణా చేశారని, కూటమి ఏర్పడిన తరువాత గుండ్లకమ్మకు గేట్లు బిగించి రైతులకు నీటిని ఇవ్వడమే కాకుండా చేప పిల్లలను వదలడం ద్వారా చేపలు పట్టే వారికి జీవనోపాధి కల్పించామని వెల్లడించారు. అదే విధంగా గుండ్లకమ్మ, వెలిగొండ ప్రాజెక్టులను కూడా పూర్తి చేస్తామని తెలిపారు. చెప్పిన విధంగా రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాత సుఖీభవ పథకాన్ని అమలు చేశామన్నారు. ఆగస్ట్ 15 నుంచి మహిళలకు ఉచిత బస్ పథకాన్ని అందుబాటులోకి తెస్తున్నామని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. నేతన్నల చేతి మగ్గాలకు 200 యూనిట్లు, మర మగ్గాలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. నేతన్నల ఉచిత విద్యుత్ పథకం కోసం కూటమి ప్రభుత్వం రూ.125 కోట్లు ఖర్చు చేస్తుందన్నారు. కూటమి ప్రభుత్వం ఏమీ చేయడం లేదని అసత్య ప్రచారాలు చేస్తున్న వైసీపీ నేతలు కళ్లున్నా చూడలేని బుద్ధి హీనులని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఏపి మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, ఏపి పర్యాటక శాఖ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, ఎమ్మెల్యేలు ముత్తుముల అశోక్‌రెడ్డి, కందుల నారాయణరెడ్డి, ఉగ్రనరసింహారెడ్డి, ఎం ఎం కొండయ్య, యర్రగొండపాలెం టీడీపీ ఇన్ఛార్జ్ ఎరిక్షన్ బాబు, జనసేన గిద్దలూరు ఇన్‌ఛార్జి బెల్లంకొండ సాయిబాబు, పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

## దేశంలోనే అత్యధిక సంక్షేమం అందిస్తున్న ఏకైక రాష్ట్రం ఆంధ్రప్రదేశ్



రూ.4 వేల కోట్లతో గిద్దలూరు, బనగానపల్లెకు 4 లైన్ల రోడ్డు నిర్మిస్తున్నాం, బేస్తవారిపేట నుంచి ఒంగోలుకు నాలుగు లైన్ల రోడ్డు నిర్మిస్తున్నాం. సీఎం చంద్రబాబు నాయుడు దర్శి పర్యటన సెట్టింగ్ అని వైసిపి నేతలు మాట్లాడటం సిగ్గుచేటు, చంద్రబాబు నాయుడు ఎర్రటి ఎండలో రెండు గంటలపాటు రైతులు మధ్య గడిపారు. వైసీపీ నేతల కళ్ళకు పొరలు గమ్మి ఇష్టానుసారం మాట్లాడుతున్నారు. ప్రకాశం జిల్లాలో గెలిచిన ఇద్దరు వైసీపీ ఎమ్మెల్యేలు ఏనాడు అసెంబ్లీకి రాలేదు, వారికి ప్రజా సమస్యలు పట్ల చిత్తశుద్ధి లేదు. వెలుగొండ పూర్తికాకుండానే జగన్ జాతికి అంకితం చేసి జిల్లా ప్రజలను మోసం చేశాడు. మేం ఇచ్చిన మాట ప్రకారం మార్కాపురం జిల్లా చేస్తాం, వెలుగొండ పూర్తి చేసి జిల్లాను సస్యశ్యామలం చేస్తామని మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి అన్నారు. ఈ కార్యక్రమంలో ఏపి మారిటైం బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య, ఏపి పర్యాటక శాఖ కార్పొరేషన్ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, ఎమ్మెల్యేలు ముత్తుముల అశోక్‌రెడ్డి, కందుల నారాయణరెడ్డి, ఉగ్రనరసింహారెడ్డి, ఎం ఎం కొండయ్య, యర్రగొండపాలెం టీడీపీ ఇన్ఛార్జ్ ఎరిక్షన్ బాబు, జనసేన గిద్దలూరు ఇన్‌ఛార్జి బెల్లంకొండ సాయిబాబు, పలువురు కూటమి నేతలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పెండింగ్ సమస్యలు పరిష్కరించండి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 4)**

జిల్లాలో జర్నలిస్టుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుఫెడరేషన్ జిల్లా కమిటీ నేతలు డిమాండ్ చేశారు. వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోరుతూ ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం డిమాండ్స్ డే కార్యక్రమం నిర్వహించారు. అనంతరం మీకోసం కార్యక్రమంలో సంయుక్త కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణను కలసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా నాయకులు మాట్లాడుతూ సుదీర్ఘకాలంగా పెండింగ్ లోని జర్నలిస్టుల ఇంటి స్థలాల కేటాయింపు, పెన్షన్ చెల్లింపు, అక్రిడిటేషన్ల జారీకి చర్యలు తీసుకోవాలని కోరారు. మీడియాలోని ప్రస్తుత పరిస్థితిని అధ్యయనం చేసేందుకు వీలుగా మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టుల అవార్డులను ప్రదానం చేయాలని, రాష్ట్ర, కేంద్రంలో వృద్ధ జర్నలిస్టుల కోసం వృద్ధాశ్రమం నిర్మాణం అంశాలపై వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన జెసి రోణంకి గోపాల కృష్ణ జర్నలిస్టుల పెండింగ్ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా మాజీ కార్యదర్శి ఎస్వి బ్రహ్మం, జిల్లా గౌరవాధ్యక్షులు వి భక్తవత్సలం, మీడియా కోఆర్డినేటర్ ఎల్. రాజు, మీడియా కెమెరామెన్ అసోసియేషన్ అధ్యక్షులు వి నాగేశ్వరరావు, సీనియర్ జర్నలిస్టులు తిరుపతిరెడ్డి, శ్రీనివాసరావు, ప్రజాశక్తి డెస్క్ ఇన్చార్జి ఆర్ తారక రామారావు, ఎస్ సురేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## షిరిడీ సాయినాథుని దర్శించుకున్న ఎమ్మెల్యే దామచర్ల

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 4)**

షిరిడీ లోని సాయిబాబా ఆలయం నందు కాకడ హారతి సమయంలో సోమవారం కుటుంబ సభ్యులతో కలిసి షిరిడీ సాయినాథుని దర్శించుకున్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు, ఒంగోలు నుండి టిడిపి నాయకులను, కార్యకర్తలను కూడా తీసుకొని వెళ్లి దర్శన భాగ్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో దామచర్ల కుటుంబ సభ్యులు నాగసత్యలత, కుమార్తెలు, టిడిపి నాయకులు కొఠారి నాగేశ్వరరావు,బండారు మదన్, బొడ్డపాటి వెంకట్, తిప్పరపల్లి రవితేజ, అబ్బూరి శ్రీను, ఆర్ల వెంకట రత్నం, రాచగర్ల వెంకటరావు, తాతా ప్రసాద్, కుప్పం రంగ సాయి,రావుల పద్మజ, తూము సుబ్బారావు, పల్లపోతు వెంకటేశ్వర్లు, తాత ప్రసాద్, పప్పు శ్రీనివాసరావు, బెజవాడ మురళీకృష్ణ, గోపు వీరాంజనేయులు, పులివర్తి అజయ్, నిడమనూరి పావని, ఉప్పలపాటి నాగేంద్రమ్మ,బీరం అరుణ రెడ్డి, బోను దుర్గ, తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.











# ఘనంగా బీటెక్ మొదటి ఏడాది విద్యార్థుల స్వాగత కార్యక్రమం

## పాల్గొన్న విద్యార్థులు, తల్లిదండ్రులు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 4)

ఒంగోలులోని క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో 2025 - 26 విద్యాసంవత్సరం బీటెక్ విద్యార్థుల స్వాగత (ఇనాగురల్) కార్యక్రమం సోమవారం ఘనంగా నిర్వహించారు. కౌన్సిలింగ్ ద్వారా క్విస్ కళాశాలను ఎంచుకున్న విద్యార్థులకు స్వాగతం చెబుతూ ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ డాక్టర్ నిడమానూరి శ్రీ గాయత్రి మొదటి ఏడాది విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. కార్యక్రమంలో భాగంగా మొదట సరస్వతి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడిన సూర్య కల్యాణ్ చక్రవర్తి కాలేజి పెట్టిన మొదటి ఏడాది 180 మంది విద్యార్థులు చేరారని, ఆ సంఖ్య ఇప్పుడు దాదాపు 2వేలకు చేరిందని అన్నారు. 27 ఏళ్లలో విద్యాసంస్థల్లో ఎన్నో మార్పులు వచ్చాయని, ఎంతో అభివృద్ధి చెందిందని తెలిపారు. ప్రపంచంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా, అవసరాలకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో క్వాలిటీ విద్యను అందిస్తున్నట్లు చెప్పారు. ప్రపంచంలో ఉత్పన్నమవుతున్న ప్రాబ్లమ్స్ ని తెలుసుకుని, దాన్ని డిరైవ్ చేసి, దానికి పరిష్కారం చూపించగలిగిన వాళ్లకు మాత్రమే ప్రస్తుతం ఉద్యోగావకాశాలు ఉన్నాయని, రిసెర్చ్ చేసి చదివే విధానం క్విస్ కళాశాలలో ప్రవేశపెట్టినట్లు కల్యాణ్ చక్రవర్తి అన్నారు. క్విస్ విద్యాసంస్థల ఎగ్జిక్యూటివ్ వైస్ ఛైర్మన్ శ్రీగాయత్రి మాట్లాడుతూ క్విస్ ఇంజనీరింగ్ కళాశాలలో మొదటి ఏడాది నుంచే సాఫ్ట్ స్కిల్స్, ప్రాజెక్టులు లాంటి ముఖ్యమైన అంశాలపై శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రపంచంలో అత్యంత పోటీ ఉందని ఆ పోటీని తట్టుకుని నిలబడే విధంగా విద్యార్థులను తయారు చేస్తామని అన్నారు. దాని ఫలితమే గత ఏడాది 928పైగా ఉద్యోగాలు విద్యార్థులకు వచ్చాయని చెప్పారు. ప్రతి విద్యార్థి తరగతులకు హాజరై ఉన్నత భవితకు బాటలు వేసుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు కూడా విద్యార్థులు ఏం చదువుతున్నారు? ఎలా చదువుతున్నారు అనే విషయంపై దృష్టి సారించాలని అన్నారు. మీరంతా ఉన్నతమైన కళాశాలను ఎంచుకున్నారని అభినందనలు తెలియజేశారు. అనంతరం కళాశాల డీపీఎస్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ బి.వి. సుబ్బారావు మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థులు చేసే రియల్ టైమ్ ప్రాజెక్ట్ ల గురించి వివరించారు. కల్యాణ్ చక్రవర్తి గారి గొప్ప విజన్ వల్ల ఇదంతా సాధ్యం అవుతుందని అన్నారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ వై.వి. హనుమంతరావు విద్యార్థులకు, తల్లిదండ్రులకు అభినందనలు తెలియజేశారు. కళాశాల విధివిధానాలు, నిబంధనలను వివరించారు. అనంతరం కళాశాలలోని డీన్ లు, డైరెక్టర్ లు, హెచ్ వోడీలను విద్యార్థులకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన మొదటి సంవత్సరం హెచ్ వోడీ డాక్టర్ గంటా శ్రీనివాసరావు విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం కళాశాల గురించి, డిపార్ట్ మెంట్ గురించి వివరించారు. కళాశాలలో ఉన్నటువంటి డిసిప్లైన్ తదితర అంశాల గురించి తల్లిదండ్రులకు వివరించారు. అనంతరం కళాశాల డీన్ అకడమిక్స్ డాక్టర్ సత్య మెహర్ సిలబస్, పరీక్షల విధానం, హాజరు నిబంధనలు మొదలైన వాటి గురించి వివరించారు. ట్రైనింగ్ అండ్ ప్లేస్ మెంట్స్ డీన్ జగదీశ్ కళాశాలలో అందిస్తున్న ప్రత్యేక ట్రైనింగ్ ప్రోగ్రామ్ గురించి వివరించారు. కార్యక్రమంలో శ్రీ నిడమానూరి ఎడ్యుకేషనల్ సొసైటీ వైస్ ప్రెసిడెంట్ చెంచు ప్రసాద్, డీన్‌లు, డైరెక్టర్లు, హెచ్‌వోడీలు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# కనిగిరి బీసీ బాలుర హాస్టల్2ను తరలించాలనే నిర్ణయం విరమించుకోవాలి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 4)

కనిగిరి బిసి బాయ్స్ హాస్టల్‌ను వెలిగండ్ల మండలం ఇమ్మడి చెరువు గ్రామానికి తరలించవద్దని జాయింట్ కలెక్టర్ కి వినతి పత్రంను ఎస్ఎఫ్ఐ ప్రకాశం జిల్లా కమిటీ అందించారు. కనిగిరి బీసీ బాలుర హాస్టల్2 ను వెలిగండ్ల మండలంలోని ఇమ్మడి చెరువు గ్రామంకు తరలించాలనే నిర్ణయాన్ని విరమించుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు సీహెచ్ వినోద్ డిమాండ్ చేశారు. వెలిగండ్ల మండలంలో ఈపాటికే ఒక బీసీ హాస్టల్ వున్నది. నియోజకవర్గ కేంద్రం, పైగా విద్యా కేంద్రం కనిగిరి నుంచి ఈ హాస్టల్‌ను తరలిస్తే బీసీ, పేద విద్యార్థులు విద్యకు దూరమవుతారు. బాగా నడిచే హాస్టల్ను రద్దు చేసి వేరే చోటికి తరలించాలనే నిర్ణయాలు చేయడం వెనుక ఆంతర్యం ఏమిటో? జిల్లా సంక్షేమ అధికారి సమాధానం చెప్పాలి.స్థానిక ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు, ప్రస్తుతం ఆ హాస్టల్లో వున్న చదువుతున్న విద్యార్థులు, ఎవరి అభిప్రాయాలు సేకరించకుండా ఇలాంటి నిర్ణయాలు చేయడం సరైనది కాదు తక్షణమే ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇమ్మడి చెరువు గ్రామంలో హాస్టల్ అవసరం అయితే ఈపాటికి జిల్లాలో మూతబడిన హాస్టల్స్ చాలా ఉన్నాయి వాటిని షిఫ్ట్ చేయాలి అంతేకానీ అత్యంత అవసరం ఉండి, నియోజకవర్గానికి కేంద్రం అయి ఉండి, విద్యా కేంద్రం అయిన కనిగిరి నుండి ఈహాస్టల్ ను తరలించడం అంటే పేద విద్యార్థుల పట్ల ప్రభుత్వం యొక్క వివక్ష అర్థమవుతుందన్నారు. ప్రజా సంఘాలను, తల్లిదండ్రులను కలుపుకొని ఈ హాస్టల్ ను నిలుపుకోవడం కోసం పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని తెలిపారు.

# ఉద్యోగ విరమణ పొందిన హోం గార్డు సేవలను అభినందించిన ఎస్పీ దామోదర్

### సుదీర్ఘకాలం సేవలందించి ఉద్యోగ విరమణ పొందిన హోంగార్డ్‌ను ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 4)

ప్రకాశం జిల్లా పోలీస్ శాఖకు చెందిన కనిగిరి సబ్ డివిజన్ పొన్నలూరు పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న గాలంకి చెన్నయ్య గత నెల 31న ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా ఈ రోజు సోమవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో, జిల్లా ఎస్పీ ఏ.ఆర్. దామోదర్, శాలువాతో, పుష్పగుచ్ఛాలతో సత్కరించి ఘనంగా ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ గాలంకి చెన్నయ్య కుటుంబ పరిస్థితులు ,యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. హోంగార్డుగా విధి నిర్వహణలో ఎంతో నిబద్ధతతో డ్యూటీలు చేశారని, సుదీర్ఘంగా 30 సంవత్సరాలు కేటాయించిన విధులను విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు. పదవీ విరమణ అనంతరం అందే నగదును చక్కటి ప్రణాళికతో భవిష్యత్ అవసరాల కోసం జాగ్రత్తగా వినియోగించుకోవాలని సూచించారు. ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని, కుటుంబ సభ్యులతో కలిసి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులో వారికి ఏ సహాయం కావాలన్నా పోలీస్ శాఖ ఎల్లవేళలా వారికి తోడుగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో హోంగార్డ్ ఆర్ఐ సీతారామి రెడ్డి, ఏఆర్ఎస్పై కె.శ్రీనివాసరావు, కనిగిరి ఇన్స్ట్రక్టర్ ఏఆర్హెచ్‌సీ గోపాల్ కృష్ణ పాల్గొన్నారు.

# స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని 5న జరిగే ధర్నాను జయప్రదం చేయండి

## జి పి రామారావు పిలుపు

(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 4)



విద్యుత్ చార్జీల నిలువు దోపిడీ ప్రమాదకరమైన స్మార్ట్ మీటర్లు రద్దు చేసే వరకు వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలు నిర్వహిస్తామని అందులో భాగంగా ఈనెల 5న కనిగిరిలోని ఆర్టీవో కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి జిపి రామారావు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గత ప్రభుత్వంలో 9సార్లు కరెంటు చార్జీలు పెంచి రూ.32 వేల కోట్ల భారం ప్రజలపై మోపిందన్నారు. ఆనాడు చంద్రబాబు నాయుడు ఇక నుంచి ఈ బాధలు ఉండవని మేము అధికారంలోకి వస్తే కరెంట్ చార్జీలు పెంచమని పెంచిన విద్యుత్ చార్జీలను తగ్గిస్తామని ఎన్నికలలో హామీలు ఇచ్చి నేడు ఆ హామీని విస్మరించడం దారుణం అన్నారు. స్మార్ట్ మీటర్లు పగలగొట్టండని లోకేష్ ఆనాడు పిలిపిచ్చారని నేడు అదే స్మార్ట్ మీటర్లను ఇంటింటికి బిగిస్తున్నారని లోకేష్ ప్రజలకు నమ్మకద్రోహం చేశారన్నారు. స్మార్ట్ మీటర్ల పేరుతో ప్రజలను దోచుకోవడానికి పాలకులు పూనుకుంటున్నారని ఆదాని కంపెనీ రాష్ట్రంలోని రెండు కోట్ల మంది వినియోగదారులకు పాత మీటర్లు తొలగించి కొత్త స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారు అన్నారు. ఇది మీటర్ మార్పు మాత్రమే కాదు విధానం మార్పు అని విద్యుత్ పంపిణీ ప్రైవేటుకరణకు కార్పొరేట్లకు కట్టబెట్టడానికి చేస్తున్న కుట్రలో భాగమని పేర్కొన్నారు. ఈ మీటర్ ఖర్చు సింగల్ ఫేస్ కు రూ.9 వేలు, త్రీ ఫేస్ కి రూ.17 వేలు రెట్టింపు చార్జీలు వసూలు చేస్తున్నారని 93 నెలల్లో వాయిదా పద్ధతిలో జనం నుంచి వసూలు చేస్తారని తెలిపారు. అదాని స్మార్ట్ మీటర్లు ఆపే వరకు పెట్టిన మీటర్లు తొలగించే వరకు ట్రూ ఆఫ్ చార్జీలు విధానాన్ని తొలగించే వరకు అదనపు భారాలను తగ్గించేవరకు ఈ దశల వారి పోరాటం చేస్తామన్నారు. అందులో భాగంగా ఈనెల 5న ఆర్డీవో కార్యాలయం వద్ద జరిగే ధర్నా కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి గులాం, నియోజకవర్గ సహాయ కార్యదర్శి పి మోహన్, ఏఐటీయూసీ నాయకులు ఖాసీం పీరా, గుజ్జుల బాలిరెడ్డి, దాసరి సునీత, అంజమ్మ పాల్గొన్నారు.

# కేంద్ర పెట్రోలియం మంత్రిని కలిసిన ఎంపీలు



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 4)

కేంద్ర పెట్రోలియం, నేచురల్ గ్యాస్ మంత్రి హర్దీప్ సింగ్‌పూర్‌ని ఆయన కార్యాలయంలో సోమవారం ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఇతర పార్లమెంట్ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా ఆంధ్ర రాష్ట్రానికి సంబంధించిన కొన్ని ప్రతి పాదనలను ఆయన దృష్టికి తీసుకు వెళ్లారు. ముఖ్యంగా రామాయపట్నంలోని బీపీసీఎల్ రిఫైనరీ, ఓఎన్‌జీసీ జాక్-అప్ రిగ్‌ను ఇవ్వడానికి హిందూస్తాన్ షిప్‌యార్డ్ లిమిటెడ్‌ను పరిగణనలోకి తీసుకోవడం కాంట్రాక్టు, ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద విస్తరించిన ప్రయోజనాలలో ఆంధ్రప్రదేశ్‌లోని 65.40 లక్షల క్రియాశీల దీపం లబ్ధిదారులందరినీ చేర్చడం వంటి ప్రతిపాదనలను త్వరితగతిన పూర్తి చేయాలని కేంద్ర మంత్రిని కోరారు.

# వరిగిసేను సంఘంలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 4)

మాజీ ఎమ్మెల్యే కందుకూరు నియోజకవర్గం వైయస్ఆర్ సీపీ ఇన్చార్జి బుర్రా మధుసూదన్ యాదవ్ ఆదేశాల మేరకు చంద్రబాబు నాయుడు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేక కూటమి ప్రభుత్వ హామీలు నీటి మీద రాతలే అని వారి వైఫల్యాలను క్యూఆర్ కోడ్ తో ప్రజలకు వివరిస్తూ ఉలవపాడు గ్రామపంచాయతీ పరిధిలోనీ వరిగచేను సంఘంలో సోమవారం లిబాబు షూరిటీ - మోసం గ్యారెంటీ కార్యక్రమం మండల వైఎస్ఆర్సిపి ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి మాణికల నాగలక్ష్మి మండల పార్టీ అధ్యక్షులు నన్నం పోతురాజు , పార్టీ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ వెలిచర్ల ధనకోటి, నియోజవర్గ ఎంప్లాయిస్ మరియు పెన్షనర్స్ విభాగం అధ్యక్షులు మర్లపాటి ఆదాం , నియోజవర్గ యువజన అధ్యక్షులు మద్దసాని నవీన్ , జిల్లా ఐటి వింగ్ సెక్రెటరీ కోర్టు కోటయ్య , జిల్లా ఎస్సీ సెల్ సెక్రెటరీ వెలిచెర్ల చంద్రశేఖర్ , హెచ్ఈసి మెంబర్ అమ్మనబ్రోలు బ్రహ్మయ్య , సయ్యద్ దస్తగిరి , మండల కమిటీ సభ్యులు వేమూరి వెంకటేశ్వర్లు , మండల కమిటీ సభ్యులు స్వయంపాకుల చంద్రమౌళి , ఎర్రజొన్న మాధవరావు, వార్డు మెంబర్లు సిహెచ్ సుజాత , ఎం ప్రభాకర్, మాజీ ఎంపీటీసీ ఎం పాపమ్మ , స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## బాధితులకు తక్షణ న్యాయం అందేలా కృషి చేయాలి

### ప్రకాశం జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్

### పోలీస్ గ్రీవెన్స్‌కు 67 ఫిర్యాదులు





**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 4)**

ప్రజా ఫిర్యాదులను పరిష్కరించేందుకు సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ ఏ ఆర్ దామోదర్ పోలీస్ అధికారులు ప్రజా ఫిర్యాదుల పరిష్కార కార్యక్రమం (మీకోసం) నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫిర్యాదిదారులు తమ సమస్యలను జిల్లా ఎస్పీ, పోలీస్ అధికారులకు విన్నవించుకున్నారు. ఫిర్యాదుదారులతో ముఖాముఖీగా మాట్లాడి వారి ఫిర్యాదుల పూర్వాపరాలను అడిగి తెలుసుకుని, వాటిని చట్టపరంగా త్వరితగతిన పరిష్కరిస్తామని జిల్లా ఎస్పీ భరోసా కల్పించారు. అందిన ఫిర్యాదులపై పోలీస్ స్టేషన్ అధికారులతో మాట్లాడి, తక్షణమే విచారణ జరిపి బాధితులకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కుటుంబ కలహాలు, భర్త/అత్తారింటి వేధింపులు, చీటింగ్, జాబ్ ఫ్రాడ్, భూ వివాదాలు, ఇతర సమస్యల గురించి ప్రజా పిర్యాదులు వచ్చాయి.

వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని....

తన అవసరాల నిమిత్తం ఏటీఎంలో డబ్బులు జమ చేయడానికి వెళ్లగా మిషన్ పనిచేయలేదు. ఆ సమయంలో ఒక వ్యక్తి నెఫ్ట్ ద్వారా డబ్బులు పంపిస్తానంటూ డబ్బులు పంపినట్లుగా ఫేక్ మెసేజ్ చూపించి, అతనిని నమ్మించి, రూ.50,000 తీసుకున్నాడు. అయితే డబ్బులు అకౌంటులో పడకపోవడంతో మోసం చేసాడని ఒంగోలు, వెంకటేశ్వర కాలనీకి చెందిన ఒక వ్యక్తి ఫిర్యాదు.

తనకు ఒక సంస్థలో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి, నకిలీ ఉత్తర్వు పత్రాలు చూపించి, తన వద్ద నుంచి రూ.2 లక్షలు తీసుకుని ఉద్యోగం ఇప్పించకపోగా, తీసుకున్న డబ్బులు తిరిగి అడిగితే చల్లని చెక్కు ఇచ్చి మోసం చేశారని కందుకూరు టౌన్‌కు చెందిన ఓ మహిళ ఫిర్యాదు. ఈ కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ సెల్ ఇన్స్పెక్టర్ దుర్గ ప్రసాద్, డిటిసి ఇన్స్పెక్టర్ షమీముల్లా, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పాండు రంగారావు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సై జనార్ధన్ రావు, సిబ్బంది పాల్గొన్నారు.

# 6న చుండూరు నర మేద స్మారక సభలు జరపండి

## దళిత నేత నీలం నాగేంద్ర రావు విజ్ఞప్తి

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 4)**

ఈ నెల 6న చండూరు దళిత నర మేద స్మారక సభలు జరపాలని దళిత హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు దళితులకు విజ్ఞప్తి చేశారు .సోమవారం స్థానిక కార్యాలయంలో జరిగిన సమావేశంలో నాగేంద్ర రావు మాట్లాడుతూ 1991 ఆగస్టు 6న గుంటూరు చుండూరులో మాల పళ్ళను చుట్టుముట్టి కాంగ్రెస్ పార్టీకి చెందిన రెడ్డి కుల హంతకు ముఠా పదిమంది దారుణంగా నరికి చంపారన్నారు. అప్పటి కాంగ్రెస్ ముఖ్యమంత్రి నేదురు మల్లీ జనార్ధన్ రెడ్డి హయాంలో ఇన్స్పెక్టర్ సాయిబాబా కనుసన్నల్లో మాలలను నిరాయుధలను చేసి ఇళ్లల్లో నుంచి బయటికి తరిమి నర హంతకుల్ల రెడ్ల ముఠాకు హత్యాకాండ కు పోలీసులు ప్లాన్ చేశారు అన్నారు. మాలపల్లి ని చుట్టుముట్టి పిల్లల్లో ఉన్న కత్తులు, గడ్డపారలతోటి, కత్తి పీటలు కూడా స్వాధీనం చేసుకొని చుండూరు దళిత హత్యాకాండ కి కాంగ్రెస్ నాయకుల కనుసందుల్లో మారణ హెూమానికి కాకి సహకారం అందించారు అన్నారు. చుండూరులో మాలలను తరుముకుంటూ వేట కొడవళ్లతో కత్తులతో వెంటాడుతూ పదిమందిని చంపి శవాలను గోతాలలో చుట్టి నరరూప రాక్షస హంతక రెడ్డి ముఠా తుంగభద్ర నదిలో పడేసారన్నారు దళిత ఓట్లతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ చుండూరులో దళితుల శవాలను మూడు రోజులపాటు తుంగభద్రా నది నుండి బయటికి తీయలేదు అన్నారు . రాష్ట్రమంతా దళితుల ఆందోళనలతో కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల శవాలను తెనాలి ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం పంపించింది అన్నారు. చుండూరు మారణకాండ నేపథ్యంలో



అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం దళితులపై పోలీస్ ఎమర్జెన్సీ విధించింది అన్నారు యూనివర్సిటీ విద్యార్థులపై లాఠీచార్జి అక్రమ అరెస్టులు జరిపించింది అన్నారు చుండూరు రాకుండా నీ నిషేధించింది అన్నారు చుండూరు రైల్వే స్టేషన్ లో కూడా దళితులను దిగినీయకుండా పోలీస్ ఆంక్షలు విధించింది అన్నారు చుండూరు దళితల శవాల ఊరేగింపు సమయంలో అప్పుడు పీపుల్స్ సభ్యులు మరియు చుండూరులోనే రెడ్ల గృహాలను తగలబెట్టారన్నారు ఆ ఘటనలో మల్లారెడ్డి అని చుండూరు అంతకు ముట్ట సభ్యుడు కూడా చనిపోయారు అన్నారు. చుండూరు ఊరు నడి ఒడ్డులోనే మాలల శవాలను దళిత ఉద్యమం ఖననం చేసింది అన్నారు. చుండూరు మాలల సమాధులను రక్త క్షేత్రమని దళిత మహా నాయకుడు కత్తి పద్మారావు పేరు పెట్టారు. చుండూరు దళిత మారణకాండపై నిరసనలు జరగకుండా కాంగ్రెస్ ప్రభుత్వం నిరంకుశ దూరనతో రాష్ట్రమంతా రెడ్ అలర్ట్ ప్రకటించింది అన్నారు. చుండూరు బాధితుల పక్షాన నిరాహార దీక్ష చేస్తున్న శిబిరంలోని చుండూరు పల్లవీరుడు అనిల్ కుమార్ ను కాంగ్రెస్ కాకీలు కాల్చి చంపారన్నారు రాష్ట్రంలో చుండూరు దళిత విస్తరించకుండా దళిత హంతకు ముఠాకు కొమ్ము కాస్తూ కాంగ్రెస్ నాజీ నియంత పాలన చేసింది అన్నారు రాష్ట్రంలోనే కాంగ్రెస్ దళిత వ్యతిరేక రాజ్యాంగ వ్యతిరేక ఫ్యూడల్ పాలనపై దేశ రాజధాని ఢిల్లీలో చుండూరు దళిత ఉద్యమం జరిగింది అన్నారు. అప్పటి ప్రధానమంత్రి పీవీ నరసింహారావు కలిసి తరువాత రాష్ట్రపతిని కలవడానికి 16 మంది దళిత ఎంపీలు వెళ్తే బ్రాహ్మణుల రాష్ట్రపతి అనుమతి నిరాకరించారు చుండూరు దళిత ఉద్యమమునుండే దళితుడు రాష్ట్రపతి కావాలని నినాదం ఏర్పడి నారాయణన్ అనే దళితుడు రాష్ట్రపతిగా తదుపరి నియమించబడ్డారు అన్నారు. దేశ దళితుల వజ్రాయుధమైన ఎస్సీ ఎస్టీ ఆక్ట్ చుండూరు దళితుల ఫలితమే అని అందుకే ఈనెల 6న దళిత నర మీద మారక సభలు నిర్వహించాలని దళిత సంఘాలకు హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు నీలం నాగేంద్రరావు విజ్ఞప్తి చేశారు ఈ సమావేశంలో మాల మహానాడు అధ్యక్ష కార్యదర్శులు దారా అంజయ్య, కాకు మని రవి, దేవరపల్లి గోపి, కసి కుర్తి, ఆమెన్ రాజు, మేకల ఆదినారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలు జయప్రదం చేయాలి

## కరపత్రాలు ఆవిష్కరించిన ప్రజాసంఘాల నేతలు



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, ఆగస్టు 4)**

ఆగస్టు 12, 13 తేదీలలో కనిగిరిలో జరిగే వ్యవసాయ కార్మిక సంఘం ప్రకాశం జిల్లా 17వ మహాసభలను జయప్రదం చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు విజ్ఞప్తి చేశారు. మహాసభలకు సంబంధించిన కరపత్రాలను సోమవారం సుందరయ్య భవన్ లో ప్రజాసంఘాల నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ పాలకుల విధానాల వల్ల వ్యవసాయ రంగం సంక్షోభంలోకి కోరుకుపోతున్నదని అన్నారు. అమెరికా అధ్యక్షుడు అడ్డగోలుగా విధిస్తున్న సుంఖాలు, ఆంక్షలతో మన ఎగుమతులకు తీవ్ర నష్టం కలుగుతుందని అన్నారు. అధిక సబ్సిడీలు పొందుతున్న అమెరికా వ్యవసాయ ఉత్పత్తులు మనదేశంలో దిగుమతి అయితే మన వ్యవసాయ రంగం నేడున్న పరిస్థితిని కూడా కోల్పోతుందని అన్నారు. మన పంట భూములను వదిలి, మన రైతులు, మన కూలీలు ఎటుపోవాలో, ఎలా బ్రతకాలో తెలియనటువంటి దారుణమైన పరిస్థితిలు రాబోతున్నాయని అన్నారు. వ్యవసాయ ఉత్పత్తులన్నీ అమెరికా నుండి కుప్పలు తెప్పలు వచ్చి దేశంలో పడితే అసలే ఏ పంటకు గిట్టుబాటు ధరలు లేని రైతులు వ్యవసాయాన్ని వదల్లేక, తెచ్చిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు తీవ్రమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇటువంటి స్థితిలో వ్యవసాయ రంగాన్ని కాపాడుకోవడం, గ్రామీణ పేదల జీవితాన్ని నిలబెట్టుకోవడం మన ముందున్న ప్రధాన కర్తవ్యం అన్నారు. ఇలాంటి సమస్యలను మహాసభల్లో చర్చిస్తామని, వ్యవసాయ రంగాన్ని కాపాడుకునేందుకు ఉద్యమానికి కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఉపాధి హామీ చట్టాన్ని ఆహార భద్రత చట్టాన్ని విద్యాహక్కు చట్టాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేస్తున్నాయని అన్నారు. ఈ చట్టాలను కాపాడుకునేందుకు సంఘం మహాసభలు చర్చ జరుగుతుందని తెలిపారు ఈ మహాసభల జయప్రదానికి నియోజకవర్గంలోని ప్రజలు ప్రజాతంత్ర వాదులందరూ అన్ని విధాల సహాయ, సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి పి. సి కేశవరావు, జన విజ్ఞాన వేదిక నాయకులు వి. మాలకొండ రెడ్డి, జి. శ్రీనివాసరెడ్డి, డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి పి నరేంద్ర, ఐద్వా పట్టణ కార్యదర్శి కె ప్రసన్న, కె.శాంత కుమారి, యస్. కె . హజరత్, వెంకటేశ్వర్లు, ఆదిలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

# రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం



**(షణ్ముఖ వెలుగు, కనిగిరి, ఆగస్టు 4)**

ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి ఈ నెల 5న "రండి టీ తాగుతూ మాట్లాడుకుందాం" అనే వినూత్న కార్యక్రమం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కాశీభట్ల రామ సూర్యనారాయణ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఉద్యోగుల సంఘం కనిగిరి తాలూకా యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ప్రకాశం జిల్లా కార్యవర్గ సభ్యులు రామన వెంకటేశ్వర రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీడియో, ఆడియో సందేశాలను ఉద్యోగులకు ప్రదర్శిస్తామన్నారు. ఉద్యోగుల సమస్యల పై టీ తాగుతూ చర్చించుకునేలా ప్రోత్సహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉద్యోగులు అందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేసి ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి దోహదపడాలని ప్రభుత్వ ఉద్యోగులను కోరారు. ఈ సందర్భంగా కనిగిరి తాలూకా యూనిట్ అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక పెన్షనర్ల సమస్యలకు మూలాలను గుర్తించి వాటి పరిష్కారం మార్గాలను వివరించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రమేష్ బాబు, కార్యదర్శి సుబ్రహ్మణ్యం, కోశాధికారి శ్రీనివాసులు,సంఘం కమిటీ సభ్యులు శ్రీకాంత్ రెడ్డి, ప్రసాద్ చంద్ర, గోపినాధ్, మస్తాన్ వలి, తదితరులు పాల్గొన్నారు.

# అలాగాయపాలెంలో సుపరి పాలనలో తొలి అడుగు కార్యక్రమం



**(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 4)**

మండలంలోని కరేడు పంచాయతీ అలగాయపాలెం గ్రామంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం సోమవారం అలగాయపాలెం ఎస్సీ, ఎస్టి కాలనీలలో టిడిపి నాయకులు ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలతో కలసి ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమం పనుల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. తల్లికి వందనం, దీపం-2 పథకం కింద ఏడాదికి మూడు సిలిండర్లు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని ప్రజలకు వివరించి కరపత్రాలు అందజేసి మీకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు కోమట్ల వెంకటరామిరెడ్డి, పెల్లేటి శ్రీనివాసులరెడ్డి, గుమ్మడి శీను, కోమట్ల శ్రీను, కోమట్ల మహేష్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.





# ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతతో వ్యవహరించాలి

## అలసత్వం వహిస్తే చర్యలు
## అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి










(షణ్ముఖ వెలుగు స్టాఫ్ రిపోర్టర్, బాపట్ల, ఆగస్టు 4)

ప్రజల సమస్యల పరిష్కారంలో అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని పిజిఆర్ఎస్ హాలులో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు నేరుగా ఆయన స్వీకరించారు. ప్రజల నుంచి వచ్చే ప్రతి వినతిని తక్షణమే పరిష్కరించేలా బాధ్యతతో పనిచేయాలని ఆయన అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మొత్తం 205 వినతులు అందగా, వారు పలు సమస్యలకు తక్షణమే పరిష్కార మార్గం చేశారు. మిగిలిన వాటిని సంబంధిత శాఖలకు పంపించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల దరఖాస్తులపై స్పందించి, దరఖాస్తుదారులతో మాట్లాడి వారి సమస్యను పరిష్కరించి వారికి ఎండార్స్మెంట్ ఇవ్వాలని ఆయన అధికారులకు సూచించారు. పిజిఆర్ఎస్ కు వచ్చే దరఖాస్తులను ఆడిటింగ్ చేయుటకు ఆడిట్ టీం వివరాలను అందజేయాలని, వారికి ఆడిటింగ్ చేయుటలో శిక్షణ తరగతులు నిర్వహించి పిజిఆర్ఎస్‌లో వచ్చే సమస్యలను నాణ్యతతో పరిష్కరించాలని ఆయన అన్నారు. పి4 కార్యక్రమంలో బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు మ్యాపింగ్, దత్తత చేయుటలో జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి మండల ప్రత్యేక అధికారులకు, మండల స్థాయి అధికారులకు పలు సూచనలు చేశారు. కొన్ని మండలాల్లో బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు మ్యాపింగ్, దత్తత చేయకపోవడం గల కారణాలపై ఆయన ఆరా తీశారు. బంగారు కుటుంబాలు మార్గదర్శకులుగా నమోదైన వారిలో యొక్క వివరాలను గ్రామసభల ద్వారా పరిశీలించి అనర్హులను నిర్ధారించి ఆ వివరాలను ముఖ్య ప్రణాళిక అధికారికి పంపించాలని, అనర్హులను తొలగించాలని ఆయన అధికారులకు సూచించారు. నీడ్ బేస్డ్ సర్వేలో వేమూరు 45%, పర్చూరు 45%, బాపట్ల నియోజకవర్గ 40%, అద్దంకి నియోజకవర్గం 35%, చీరాల నియోజకవర్గం 29%, రేపల్లె నియోజకవర్గం లో 30% మాత్రమే చేసినట్లు గణాంకాలు తెలుపుతున్నాయని ఆయన అన్నారు. రేపటితో నీడ్ బేస్డ్ సర్వే కు చివరి రోజని ఆయన తెలిపారు. వెంటనే నీడ్ బేస్డ్ సర్వే పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు ఆయన సూచనలు జారీ చేశారు. ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీని పూర్తి చేయాలని, మిగిలిపోయిన పింఛను మొత్తాలను బ్యాంకులో జమ చేయాలని ఆయన అధికారులకు తెలిపారు.

### హర్ గర్ తిరంగా కార్యక్రమం ప్రారంభం
### జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి

కేంద్ర ప్రభుత్వం ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా హర్ గర్ తిరంగా అనే కార్యక్రమాన్ని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి తెలిపారు. జిల్లాలో ఈ కార్యక్రమాన్ని మొదటి విడతగా ఆగస్టు 2 నుంచి 8వ తేదీ వరకు, రెండో విడతగా 9 నుంచి 12వ తేదీ వరకు, మూడో విడతగా 13 నుండి 15వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా వివిధ శాఖల ద్వారా నిర్వహించే వినూత్న కార్యక్రమాల్లో జాతీయ జెండా ప్రస్ఫుటంగా కనిపించే విధంగా ఫోటోలు తీసి హర్‌ఘర్ తిరంగా.కాం వెబ్సైట్ నందు నమోదు చేయాలని ఆయన తెలిపారు. పాఠశాలల్లో, కళాశాలల్లో విద్యార్థులకు 'మై తరంగ' అనే అంశంపై పోటీలు నిర్వహించాలని, ఆ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ఆగస్టు 15వ తేదీన ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందని ఆయన అధికారులకు తెలిపారు.

ఆక్వా ప్రాసెసింగ్ సెంటర్లు, గ్రానైట్ మైనింగ్, గ్రానైట్ కటింగ్, పాలిషింగ్, ఎంఎస్ఎంఈ మొదలగు పారిశ్రామిక కేంద్రాలలో, వాణిజ్య కేంద్రాల్లో పనిచేస్తూ చట్ట పరిధిలోకి వచ్చే ప్రతి కార్మికునికి రిజిస్ట్రేషన్ చేయించాలని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి జిల్లా కార్మిక శాఖ అధికారికి పలు సూచన చేశారు. జిల్లాలో నిర్వహణలో ఉన్నటువంటి వాణిజ్య, పారిశ్రామిక రంగంలో పనిచేస్తున్నటువంటి కార్మికులకు దినసరిభత్యం సరిగా అందుతుందా లేదా, యజమానుల యొక్క ప్రవర్తనను పరివేక్షించాలన్నారు. ప్రతి కార్మికుడిని ఈ శ్రమం లో నమోదు చేయాలని, ప్రమాదవశాత్తు చనిపోతే వారికి వచ్చే ప్రయోజనాలను అందించడానికి ఆధార్ తో పాటు వారి వివరాలను నమోదు చేయాలని కార్మిక శాఖ అధికారికి ఆయన ఆదేశాలు జారీ చేశారు.

జిల్లాలో ఏ షాపులో కూడా యూరియా కొరత లేకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి వ్యవసాయ శాఖ అధికారికి సూచనలు చేశారు. యూరియాను ఎమ్మార్పీ ధర కంటే అధిక ధరలకు అమ్మిన సంబంధించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆయన వ్యవసాయ అధికారులను ఆదేశించారు. పిల్లలను దత్తత తీసుకోదలచిన తల్లిదండ్రులు చట్టపరంగా మాత్రమే దత్తత తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. చట్టపరంగా కాకుండా ఇతర మార్గాల ద్వారా పిల్లలను దత్తత తీసుకున్న ఎడల వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. పిల్లలను దత్తత కోరు తల్లిదండ్రులు కారా.డబ్యూసీడీ.జీవోవి.ఇన్ పోర్టల్‌ను గానీ లేదా జిల్లా బాలల పరిరక్షణ విభాగం, బాపట్ల వారిని సంప్రదించి వివరాలు తెలుసుకోవాలని ఆయన తెలిపారు. పిజిఆర్ఎస్ హాలులో జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ వారి "కలిసొచ్చే-కాలానికి నడిసొచ్చే పిల్లలు" ఫోస్టర్ కేర్ దత్తత వాల్ పోస్టర్ను, జిల్లా విద్య శాఖ అధికారి వారి " పాఠశాల విద్య" వాల్ పోస్టర్ ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ వారి "ప్రపంచ తల్లిపాల వారోత్సవం" వాల్ పోస్టర్, "కంటి ఆరోగ్యం - సంరక్షణ" వాల్ పోస్టర్ ను, "జాతీయ నులి పురుగుల నిర్మూలన" కార్యక్రమం నకు సంబంధించి వాల్ పోస్టర్, కరపత్రాలను ఆయన ఆవిష్కరించారు. జిల్లా అధికారులు సెలవు పైన గాని, కోర్టు పనులపై గాని, శిక్షణా తరగతుల పైన గాని ఇతర ఏ సందర్భంలోనైనా ప్రధాన కార్య స్థానం వదిలి వెళ్ళేటప్పుడు జిల్లా కలెక్టర్ వారి అనుమతి పొంది వెళ్లాలని, అట్లు అనుమతి పొందని అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి సంయుక్త కలెక్టర్ గంగాధర్ గౌడ్, పిడి డిఆర్డిఏ శ్రీనివాసరావు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి గ్లోరియా, అన్ని శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## సరిహద్దు దేశాలతో విద్యుత్ లైన్లు వాడకం పై మాగుంట ప్రశ్న

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 4)

భారతదేశం విద్యుత్ లైన్లు కలిగివున్న ఇతర సరిహద్దు దేశాలు, విద్యుత్ సరఫరాలు, కేటాయించిన వాడిన నిధులు, రాబడి, చెల్లింపు, దిగుమతి తగ్గింపు చర్యల గురించి ప్రస్తుత పార్లమెంటు సమావేశాలలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ప్రశ్నించారు. ఆయన అడిగిన ప్రశ్నకు కేంద్ర విద్యుత్ శాఖ సహాయక మంత్రి సరిపద్ నాయక్ సమాధానమిస్తూ సరిహద్దు దేశాలైన నేపాల్, బంగ్లాదేశ్, భూటాన్ , మయన్మార్ లతో బాగా ఉపయోగపడే విధ్యుత్ లైన్లను భారతదేశం కలిగివున్నదని, నేపాల్, బంగ్లాదేశ్, మయన్మార్, శ్రీ లంక దేశాలతో లైన్ల ఏర్పాటుకు ప్రణాళికలు చేయబడగా, యునైటెడ్ అరబ్ ఏమిరేట్స్, సౌది అరేబియా , సింగపూర్ లతో కొత్త లైన్లు ఏర్పాటుపై చర్చలు జరుగుతున్నాయని తెలిపారు. నిధులకు సంబంధించి విద్యుత్ ప్రసారదారులు చూచుకుంటారని, ప్రభుత్వం ఎలాంటి నిధులు కేటాయించదని తెలిపారు. 2020-21 నుండి 2025-26 వరకు భూటానుతో 4990 మిలియన్ యూనిట్లు ఎగుమతి 37443 మి.యూ. దిగుమతి, బంగ్లాదేశ్ కు 41327 మిలియన్ యూనిట్లు ఎగుమతి జరిగిందని, నేపాలుతో 9666 మిలియన్ యూనిట్లు ఎగుమతి, 5478 మి.యూ. దిగుమతి జరిగిందని, మయన్మారుకు 47 మిలియన్ యూనిట్లు ఎగుమతి జరిగిందని తెలిపారు. సరిహద్దు దేశాలతో ఎగుమతి- దిగుమతి అనేది ఆయా సీజన్ల బట్టి మారుతుంటదని, ఈ సర్దుబాటు విధానం వలన ఆయా ప్రాంతాలవారికి ఉపయోగకరంగా ఉంటుందని కేంద్ర మంత్రి తెలిపారు.

## తల్లిపాలు బిడ్డలకి అమృతంగా పని చేస్తుంది
## సిడిపిఓ సుశీల దేవి పిలుపు

(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, ఆగస్టు 4)



తల్లిపాలు వారోత్సవాల్లో భాగంగా కొండపి మండలం వెన్నూరు అంగన్వాడి సెంటర్‌లో తల్లిపాలు వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. సిడిపివో సుశీల దేవి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డకు అమృతంలాగా పనిచేస్తాయని తల్లిపాలలో మంచి పోషక విలువలు ఉన్నాయని తల్లులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గొట్టిపాటి సంధ్యారాణి మాట్లాడుతూ తల్లిపాలు బిడ్డలకు ఇవ్వటం వలన పిల్లలు ఎంత ఆరోగ్యంగా పెరుగుతారని, శారీరకంగా తల్లికి బిడ్డకి క్షేమమని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ విక్టోరియారాణి, అంగన్‌వాడీ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.

## అనాథ పిల్లలకు ఆధార్ కార్డుల పంపిణీ






(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 4)

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల ప్రకారం, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్పర్సన్ ఏ భారతి ఉత్తర్వుల ప్రకారం అనాథ పిల్లలకు ఆధార్ కార్డు ఇప్పించే కార్యక్రమం సాతిలో భాగంగా ప్రకాశం జిల్లా వ్యాప్తంగా న్యాయ సేవా సహాయకులు, పానల్ న్యాయవాదుల ద్వారా సమాచారం సేకరించి వారికి పూర్తిస్థాయిలో ఆధార్ కార్డు ఇప్పించే కార్యక్రమం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నిర్వహిస్తోందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి షేక్ ఇబ్రహీం షరీఫ్ తెలియజేశారు. ఇప్పటివరకు దాదాపుగా 400 మందికి ఆధార్ కార్డులు ఇప్పించడం జరిగిందని అదే విధంగా ఈ కార్యక్రమంలో భాగంగా ఈరోజు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఒంగోలు పట్టణం లోని కొత్త మార్కెట్ సెంటర్ లోని నక్కల వారి పిల్లలకు ఆధార్ కార్డు ఇప్పించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమానికి సహకరించిన రెవెన్యూ శాఖ అధికారుల ఆర్డీవో గారికి మరియు ఒంగోలు తాసిల్దారు పి. మధుసూదన్ రావు గారికి బాలల సంక్షేమ అధికారి దినేష్ గారిని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వరరావుకి న్యాయవాదులు ఎన్ రవికుమార్, రామ సుబ్బారావు, గ్రేస్ కుమారి, రాజేష్ న్యాయ సేవ సహాయకులు పెంటల శ్రీనివాసరావు, సదాశివశాస్త్రి, ఆంజనేయులు, పాటిబండ్ల సతీష్ ను అభినందించారు. ఈ కార్యక్రమం నిరంతరం జరుగుతుందని అర్హులైన వారు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సంప్రదించి వారి యొక్క సమస్యల పరిష్కరించుకోవాలని అన్నారు.

## ఎర్రచందనం స్మగ్లింగ్ కేసులో కీలక సూత్రధారి, కరేడు వైసీపీ నేత అజిత్ రెడ్డి అరెస్ట్



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 4)

కలిగిరి మండలం తూర్పు దూబగుంట వద్ద అగ్రిగోల్డ్ భూముల్లో ఎర్రచందనం నరికి, అక్రమంగా తరలించిన కేసులో పోలీసులు అరెస్ట్ చేసారు. గతంలో ఇదేకేసులో అజిత్ రెడ్డి ప్రధాన అనుచరుడు వినోద్‌రెడ్డి సహా నలుగురుని అరెస్ట్ చేసారు. తాజాగా అజిత్‌రెడ్డితో పాటు శ్రీహరి (కరేడు), నిరంజన్ (కరేడు), రాజేష్ (కప్పురాళ్లతిప్ప)లను కలిగిరి పోలీసులు అరెస్ట్ చేసారు.

# 79వ స్వాతంత్ర్యదిన వేడుకలు

## పండుగ వాతావరణంలో నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, ఆగస్టు 4)

79వ స్వాతంత్ర్యదిన వేడుకలు పండుగ వాతావరణంలో నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ ఏ తమీమ్ అన్సారియా స్పష్టం చేశారు. ఇందుకు సంబంధించి తీసుకోవలసిన చర్యలపై సోమవారం ఆమె అన్ని శాఖల ఉన్నతాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. అతిథులకు ఆహ్వానం, స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులకు సన్మానం, ప్రభుత్వ పథకాలు తెలియజేసేలా శకటాలు, ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు, ప్రతిభ చూపిన అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాల ప్రదానం, సాంస్కృతిక కార్యక్రమాలు, వీటిని వీక్షించేందుకు విద్యార్థులను తరలించడంపై ఇప్పటినుంచే సంబంధిత శాఖలు దృష్టిసారించాలని కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. శకటాలపై పథకాలకు సంబంధించిన వివరాలను సమగ్రంగా ముద్రించాలని, ఆయా శాఖల ఉన్నతాధికారులు వీటిపై ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ చెప్పారు. వేడుకల రోజున ఉదయం 8:30 గంటలకల్లా విద్యార్థులను పూర్తిస్థాయిలో పరేడ్ గ్రౌండ్లోకి తీసుకురావాలని ఆదేశించారు. ప్రోటోకాల్ విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని ఆమె స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం కాబట్టి ఫోటోలను ముద్రించే విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదు అన్నారు. ఈనెల 10వ తేదీ నాటికి ప్రశంసా పత్రాల కోసం ప్రతిపాదనలను పంపించాలని స్పష్టం చేశారు. పీ - 4 పథకములో మార్గదర్శకులను చురుకుగా గుర్తించిన వారిని, స్వతహాగా మార్గదర్శకులుగా మారిన అధికారులను ప్రశంసా పత్రాలు పొందేందుకు అత్యధిక అర్హులుగా ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కలెక్టరేట్ తో పాటు అన్ని ప్రభుత్వ కార్యాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని చెప్పారు. జాతీయ పతాకానికి ఎలాంటి అవమానం జరగకుండా స్వాతంత్ర్య దిన వేడుకల నిర్వహణ చేపట్టేలా అన్ని పాఠశాలలకు ఆదేశాలు జారీ చేయాలని ఆమె చెప్పారు. విద్యార్థులలోనూ, ప్రజలలోనూ స్వాతంత్ర్య పోరాట గొప్పదనాన్ని, విలువలను తెలిపేలా " హర్ ఘర్ తిరంగా " పేరుతో ప్రతిరోజు వివిధ స్థాయిలలో కార్యక్రమాలను చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాలకృష్ణ, జిల్లా రెవెన్యూ అధికారి బి చిన ఓబులేసు, అన్ని శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.






# అన్నదానంతో మానవతా మాధుర్యం చాటిన 'స్నేహ హస్తం'





(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్,ఆగస్టు 4)

పేద ప్రజల ఆకలి తీరుస్తూ మానవతా విలువలను సమర్థంగా చాటుతున్న స్నేహస్తం స్వచ్ఛంద సేవా సంస్థ సోమవారం కనిగిరి కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ కార్యక్రమంలో రోగులకు, డయాలసిస్ పేషెంట్లకు, గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు ఉచితంగా స్వచ్ఛమైన భోజనాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ కన్వీనర్ సుధీర్ బాబు మాట్లాడుతూ, "ఆకలితో బాధపడుతున్న వారికి అన్నదానం చేయడం కన్నా గొప్ప సేవ ఏదీ ఉండదు. ప్రతి సోమవారం ఆసుపత్రిలో మా తరఫున ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహించటం మాకు ఆనందంగా ఉంది" అని చెప్పారు. సామాజిక బాధ్యతగా ఈ కార్యక్రమాన్ని ప్రజలంతా ఆదరించాలని, పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఆచారి, గోపిశెట్టి బాల చెన్నారావు, బోర్ మెకానిక్ శీను, శంకర్, మోహన్ కుమార్ తదితరులు పాల్గొని సేవా కార్యక్రమానికి మద్దతు తెలిపారు. కార్యక్రమం సజావుగా నిర్వహించిన స్నేహస్తం సభ్యులను పలువురు అభినందించారు.

# స్వా డైమండ్స్ బ్రాంచ్‌ని ప్రారంభించిన బాపట్ల ఎమ్మెల్యే వేగశన





(షణ్ముఖ వెలుగు, బాపట్ల, ఆగస్టు 4)

బాపట్ల పట్టణంలోని అంబేద్కర్ సర్కిల్ వద్ద శ్రీ రామకృష్ణ జ్యూలరీ మార్ట్ వారి స్వా డైమండ్స్ బ్రాంచ్‌ని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ అధ్యక్షుడు గొలపల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# దాసరి అడవి కోటయ్యకు నివాళులు



(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 4)

మండల కేంద్రమైన ఉలవపాడు అంబేద్కర్ నగర్‌లో సోమవారం మాజీ జడ్పిటిసి సభ్యులు సీనియర్ నాయకులు దాసరి అడవి కోటయ్య (డి.ఎ.కోటయ్య)భౌతికాయాన్ని మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నన్నం పోతురాజు సందర్శించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు ఎస్కే ఖాదర్బాషా, సిహెచ్సి కమిటి మాజీ సభ్యులు అమ్మనబ్రోలు బ్రహ్మయ్య, ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ దస్తగిరి పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# కనుల పండువగా మార్కెట్ యార్డ్ చైర్మన్ల ప్రమాణ స్వీకారం

**కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్‌గా పూనూరి భూపాల్ రెడ్డి**
**వైస్ చైర్మన్‌గా తోట మహాలక్ష్మి నియామకం**
**రాష్ట్ర మంత్రులు, జిల్లా ఎమ్మెల్యేల సమక్షంలో గిద్దలూరు, కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్ల ప్రమాణ స్వీకారం**
**కూటమి శ్రేణులతో పండుగ వాతావరణంలో గిద్దలూరు**



(షణ్ముఖ వెలుగు, కంభం, ఆగస్టు 4)

గిద్దలూరు పట్టణంలోని మార్కెట్ యార్డ్ ఆవరణలో "గిద్దలూరు, కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్" ల ప్రమాణ స్వీకార కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మె ముత్తుముల అశోక్‌రెడ్డి అధ్యక్షతన నియోజకవర్గ చరిత్రలో గతంలో ఎన్నడూ జరగని విధంగా వేలాదిమంది కూటమి శ్రేణుల కేరింతలతో, కన్నుల పండుగగా నిర్వహించిన ఈ ప్రమాణ స్వీకార మహోత్సవానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రాష్ట్ర సంఘీక సంక్షేమ శాఖ మంత్రి డోలాశ్రీ బాల వీరాంజనేయ స్వామి, ఉమ్మడి ప్రకాశం జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, ఉగ్ర నరసింహారెడ్డి, ఎమ్.ఎమ్ కొండయ్య, యర్రగొండపాలెం టీడీపీ ఇన్చార్జ్ ఎరిక్షన్ బాబు, దర్శి టీడీపీ నాయకులు కడియాల లలిత్ సాగర్, రాష్ట్ర మారీటైం బోర్డు చైర్మన్ దామచర్ల సత్య, రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ చైర్మన్ నూకసాని బాలాజీ గార్లు ముఖ్య అతిధులుగా హాజరయ్యారు.

మొదటగా ఎన్టీఆర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి జ్యోతి ప్రజ్వలన చేశారు. రాష్ట్ర గేయంతో సభను ప్రారంభించారు. గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ గా బైలడుగు బాలయ్య యాదవ్, కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్ గా పూనూరు భూపాల్ రెడ్డి గార్లు, మరియు వైస్ చైర్మన్లు, డైరెక్టర్లతో ఎమ్మెల్యే అశోక్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు...

అనంతరం మంత్రులు, ఎమ్మెల్యేలు సభను ఉద్దేశించి మాట్లాడుతూ.. రాష్ట్ర అభివృద్ధిని ఓర్చుకోలేక వైసిపి నాయకులు బాబు షూరిటీ మోసం గ్యారెంటీ అంటూ కార్యక్రమాలు చేసుకుంటూ తిరుగుతున్నారని, పశ్చిమ ప్రకాశం ప్రాంతానికి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి మోసం చేస్తే ఈ ప్రాంత రెడ్లు ఇంకా జగన్ జపం చేయటం సిగ్గుచేటు అని ఎమ్మెల్యే నారాయణరెడ్డి తీవ్రంగా విమర్శించారు. కులం ఒక పూటకూడా అన్నం పెట్టదని, నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటుపడే వ్యక్తి అశోక్ రెడ్డి అని అన్నారు. మార్కాపురం జిల్లాగా సాధిస్తామని పశ్చిమ ప్రకాశం ప్రాంతానికి వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి నీరు అందిస్తామన్నారు. మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ నాసిరకం మద్యాన్ని విక్రయించి ప్రజల ఆరోగ్యాలతో వైసిపి చలగాటం ఆడుకున్నదని, మద్యం కుంభకోణంతో కట్టలు కట్టలుగా డబ్బులు దొరుకుతున్నాయని అన్నారు. మద్యం కుంభకోణంలో సూత్రదారులు, పాత్రదారులు చట్టం నుండి తప్పించుకొలేరన్నారు. పశ్చిమ ప్రకాశం ప్రాంతంలో విద్యుత్ సమస్యలకు పరిష్కారం చూపించేందుకు నూతన విద్యుత్ సబ్ స్టేషన్ లు నిర్మిస్తున్నామని విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. ఈ సందర్భంగా ప్రమాణ స్వీకారం చేసిన మార్కెట్ యార్డ్ చైర్మన్లకు రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు శుభాకాంక్షలు తెలియచేశారు.. సభ అనంతరం రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, మార్కెట్ యార్డ్ చైర్మన్లకు వేద పండితుల ఆశీర్వచనాలు, ముస్లిం మత పెద్దలు, ఫాస్టర్లు ప్రత్యేక ప్రార్ధనలు చేసి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన, బీజేపీ ఇన్‌చార్జిలు, జడ్పీటీసీ సభ్యులు, మున్సిపల్ చైర్మన్, మండల పార్టీ అధ్యక్షులు, సొసైటీ బ్యాంకు చైర్మన్లు, సర్పంచులు, కౌన్సిలర్లు, మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, ఎన్డీయే కూటమి శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.





# సమాచార హక్కు చట్టంపై అవగాహన కలిగి ఉండాలి

## ఎంపీడీఓ షేక్ ఖాసిం పీరా



(షణ్ముఖ వెలుగు, మద్దిపూడి, ఆగస్టు 4)

ప్రతి ఒక్కరూ సమాచార హక్కు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో షేక్ ఖాసిం పీరా అన్నారు. మండలంలోని స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమాచార హక్కు చట్టంపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో షేక్ కాసిం పేరా మాట్లాడుతూ రాష్ట్ర సమాచార కమిషనర్ మంగళగిరి వారి ఆదేశాలతో ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. సమాచార హక్కు చట్టం వినియోగించుకునే హక్కు ప్రతి ఒక్క భారతీయునికి ఉందని ఆయన తెలిపారు. సమాచార హక్కు చట్టం 2005 సంవత్సరం నుండి అమలు చేయడం జరిగిందన్నారు. దరఖాస్తుదారులు అడిగిన సమాచారం ఇచ్చేందుకు డిడి,స్టాంపు రూపంలో చెల్లించవలసి ఉంటుందని తెలిపారు తెల్ల రేషన్ కార్డు దారులు ఏటువంటి రుసుము చెల్లించవలసిన అవసరం లేదు అన్నారు. ఎంపీపీ వాక వెంకటరెడ్డి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టంలో కొన్ని మార్పులు అవసరమని అన్నారు. అధికారులు సమాచార హక్కు చట్టం ద్వారా దరఖాస్తు చేసుకున్న 30 రోజులలో అడిగిన సమాచారం కచ్చితంగా ఇచ్చే విధంగా ఉండాలని సూచించారు. ప్రతి కార్యాలయంలో సమాచార హక్కు చట్టం అధికారుల వివరాలు తెలిపే నోటీస్ బోర్డు ఏర్పాటు చేయవలసి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో నాగూర్ వలి, డిప్యూటీ తాసిల్దార్ పి నాగరాజు, మండల అధికారులు ప్రజలు పాల్గొన్నారు.



# వెలుగొండకోసం ఉద్యమించాలి

**మూడు దశాబ్ధాలు అయినా పూర్తి కాకపోవడం చాలా బాధాకరం**
**ముంపు గ్రామాల బాధితులకు ఆర్ఆర్ ప్యాకేజీ ఇవ్వాలి**
**ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తి చేయాలి**
**ఆలోచన పరుల వేదిక ప్రతినిధి ఏబీ వెంకటేశ్వరరావు డిమాండ్**



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, ఆగస్టు 4)

వర్షాధారం తప్ప మరో నీటి ప్రత్యామ్నాయం లేని పశ్చిమ ప్రకాశం ప్రజలకు వర ప్రసాదిని పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులు ప్రారంభించి మూడు దశాబ్దాలు కావస్తున్నప్పటికీ పూర్తికాకపోవడం అత్యంత బాధాకరమని ఆలోచన పరుల వేధిక ప్రతినిధి విశ్రాంత ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు ఆందోళన వ్యక్తం చేశారు. ఏబీ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఆలోచన పరుల ప్రతినిధుల బృందం సోమవారం పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులను పరిశీలించింది. అందులో భాగంగా గొట్టిపడియ గ్యాప్ను అనంతరం దోర్నాల మండలంలోని కొత్తూరు గ్రామం వద్ద ఉన్న సొరంగ నిర్మాణ పనులను పరిశీలించడం జరిగింది.

స్థానిక ప్రెస్ క్లబ్, గొట్టిపడియ గ్యాప్ వద్ద ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా అతితక్కువ నిధులతో కొన్ని లక్షల ఎకరాలకు సాగునీరు అందించే బృహత్తరమైన ప్రాజెక్టు అని అన్నారు. ఫస్టుజ్ క్రింద 2వేల కోట్లు, రెండవ ఫేజ్ క్రింద మరో 2500 కోట్లు కేటాయిస్తే ఈ ప్రాజెక్టు నిర్మాణ పనులు పూర్తి అవుతాయని అన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే నాలుగున్నర లక్షల ఎకరాలకు సాగునీరు, సుమారు 20 లక్షల మందికి డ్రింకింగ్ వాటర్ అందడంతో పాటు ప్రకాశం ఉమ్మడి నెల్లూరు, ఉమ్మడి కడప జిల్లాల్లోని 82 మండలాలు సస్యశ్యామలం అవుతాయని ఆయన అన్నారు. 5 వేల కోట్ల రూపాయలు కేటాయిస్తే పూర్తి అయ్యే ఈ ప్రాజెక్టు నిర్మాణం పట్ల ఎందుకు తాత్సారం హిస్తున్నారో అర్ధం కావడం లేదని ఆయన అందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టు నిర్మాణ పనులు ఇలాగే నత్తనడకన సాగితే ఎప్పటికి పూర్తి అవుతుందో అర్ధం కాదని ఆయన అన్నారు. 3 లక్షల కోట్ల రూపాయలతో బడ్జెట్ను ప్రవేశపెట్టే ఈ రాష్ట్ర ప్రభుత్వానికి ఐదు వేల కోట్ల రూపాయలను ఈ ప్రాజెక్టు కేటాయించడం పెద్ద సమస్య కాదని అన్నారు. ఒకవేల నిజంగా నిధుల కొరత ఏమైనా ఉంటే వరల్డ్ బ్యాంక్ నుంచి కానీ, ఇతరత్రా సంస్థల నుంచి కానీ అప్పు తీసుకొచ్చి నిర్మాణ పనులు చేపట్టాలని అన్నారు. 2010 సంవత్సరంలో గొట్టిపడియ, సుంకేసుల, కాకర్లలో గ్యాప్ల నిర్మాణం పూర్తయ్యాయని అన్నారు. ప్రాజెక్టు పూర్తికాకపోవడంతో నిర్మాణానికి ఖర్చుపెట్టిన డబ్బులన్నీ కూడా వృధాగా పోయినట్లేనని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పలు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com

# ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

## ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్







(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం ఇన్‌ఛార్జి, ఆగస్టు 4)

ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ హెూదాలో గౌరవ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ పాల్గొన్నారు....యర్రగొండపాలెం పట్టణంలోని ప్రభుత్వ ఏరియ ఆసుపత్రి లోని సమావేశ మందిరంలో అభిృవృద్ధి కమీటి చైర్మన్ గా భాద్యతలు చేపట్టిన వెంటనే తొలిసమావేశం జరిగింది ఈ సమావేశానికి శాశన సభ్యులు తాటిపర్తి చంద్రశేఖర్ అభిృవృద్ధికమీటిచైర్మన్ గా పాల్గొన్నారు , ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఇక్కడ పనిచేస్తున్న వైద్యాధికారులు, సిబ్బంది సమిష్టి కృషితో, యర్రగొండపాలెం ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చె రోగులకు ధైర్యం, నమ్మకం భరోసా కలిగేలా సేవలు అందించాలని కోరారు. ఆసుపత్రికి వచ్చె రోగులకు వైద్య పరీక్షల నిర్వహణపై ఆరాతీసారు , రోగులకు మందులు వైధ్యపరీక్షలకు బయటకు బయటకు పంపుతున్నారని ఇది మంచి పద్దతి కాదని ప్రతిధి ఉచితంగా అందించాలని చర్చ చేసిన ఆయన, సమిష్టి కృషి సహకారంతో రోగులకు మెరుగైన వైద్య సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ప్రతిరోజు వచ్చే వందల సంఖ్యలో రోగులకు, గుత్తెదారుడితో మాట్లాడి వారికి నాణ్యమైన, సంతృప్తికరమైన భోజనం మూడుపుటల అందించాలని వైద్యాధికారులకు తెలిపారు. అర్థో వైధ్యురాలు అందుబాటులో లేని కారణంతో ఇటివల ప్రమాధాలకు గురిచెందిన చాలామంది. చనిపోయారని అమె అందుబాటులో ఉండేవిధంగా ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూపర్ డెంటుకు సూచించారు , తొలిసమావేశంలో ట్రామాకేర్ సెంటర్, రక్త నిధి కేంద్రం అవస్యకత పై జరిగిన చర్చ అజెండాను తీర్మానంలో పొందు పరిచారు. ఆసుపత్రి పరిశుభ్రతను మెరుగుపరచాలని ఆయన సూచించారు. ఆసుపత్రి ప్రాంగణంలో పచ్చదనం పెంపొందించాలని తెలిపారు. నూతన 108 వాహనాన్ని ప్రారంభించారు , అనంతరం 108 వాహనాన్ని స్వయంగా ఆయనే ఆసుపత్రి చుట్టు చక్కర్లు కొట్టారు. ఈ సమావేశంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు మందుల ఆదిశేషు, చెర్లోతాండ నాయక్‌లతో పాటు పార్టీ మండల అధ్యక్షులు ఏకుల ముసలారెడ్డి , యంపిపి దొంతాకిరణ్ గౌడ్ , జడ్పీటిసీ విజయ బాస్కర్ , సర్పంచ్ అరుణాబాయి , నాయకులు, కార్యకర్తలు, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



# పేద విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యం

## గురుకులాల్లో ఐఐటీ, నీట్ ఎక్సలెన్సీ సెంటర్లు పదికి పెంచాం
## ఐఐటి, నీట్‌లో తృటిలో అర్హత కోల్పోయిన ఎస్సి, ఎస్టీ విద్యార్థులకు ఉచిత లాంగ్ టర్మ్ కోచింగ్
## మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి





(షణ్ముఖ వెలుగు, కొండపి ఇన్‌ఛార్జి, ఆగస్టు 4)

సింగరాయకొండ డాక్టర్ బి ఆర్ గురుకుల పాఠశాల ఐఐటీ, నీట్ ఎక్సలెన్సీ సెంటర్లో విద్యార్థులకు రాష్ట్ర సాంఘీక, సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి సోమవారం మెటీరియల్స్ పంపిణీ చేశారు. పేద విద్యార్థులు జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నదే సీఎం చంద్రబాబు నాయుడు లక్ష్యమని మంత్రి అన్నారు. సోమవారం సింగరాయకొండలోని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ఐఐటీ, నీట్ ఎక్సలెన్సీ సెంటర్లో విద్యార్థులకు నారాయణ విద్యా సంస్థల సహకారంతో ఉచిత మెటీరియల్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయస్వామి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచన మేరకు రాష్ట్రంలోని గురుకులాల్లో ఐఐటీ, నీట్ ఎక్సలెన్సీ సెంటర్లు మూడు నుంచి 10కి పెంచామన్నారు. ఐఐటి, నీట్ లో తృటిలో అర్హత కోల్పోయిన ఎస్సి, ఎస్టీ గురుకులాల వద్యార్థులకు ఉచిత లాంగ్ టర్మ్ కోచింగ్ ఇస్తున్నట్టు మంత్రి తెలిపారు. ఈ లాంగ్ టర్మ్ కోచింగ్ శిక్షణకు నారాయణ విద్యాసంస్థలు తమస్టాప్ ను ఉచితంగా ఇస్తుందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ, ఐఐటీ, నీట్ లాంగ్ టర్మ్ కోచింగ్ కి స్టాఫ్ ని ఇచ్చినందుకు మంత్రి నారాయణకు మంత్రి స్వామి కృతజ్ఞతలు తెలిపారు.

# పెద్ద దోర్నాల ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్






(షణ్ముఖ వెలుగు, పెద్దదోర్నాల, ఆగస్టు 4)

దోర్నాల ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించి ప్రభుత్వ ఆసుపత్రిలో ఎక్సరే,థైరాయిడ్ కేంద్రాలను యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ప్రారంభించారు. పెద్ద దోర్నాలోని ప్రభుత్వ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ సందర్శించారు. ప్రభుత్వ వైద్యుల నుంచి శాలువాలు, పూలమాలలతో ఘన స్వాగతం అందుకున్న ఆయన, కేంద్రంలో ఎక్సరే గది, రక్త పరీక్ష గదిని ప్రారంభించారు. వైద్యులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కేంద్రంలోని సిబ్బంది లోపాలు, సదుపాయాల కొరతలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనస్తేషియా, గైనకాలజీ వైద్యులు, పోస్టుమార్టం గది లేనప్పటికీ వాటిని త్వరితగతిన అందించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ కమిటీ చైర్మన్గా ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ ను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నేషనల్ హైవే అథారిటీ సహకారంతో అంబులెన్స్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రోగులపై ప్రేమతో వ్యవహరించాలని వైద్యులకు సూచించారు. కార్యక్రమంలో వైద్యులు నాగమహేశ్వరి దేవి, లావణ్య, సంజీవ్, ఆనందరావు, నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్ వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మార్కెట్ యార్డు డైరక్టర్‌కు అభినందనలు



(షణ్ముఖ వెలుగు, గిద్దలూరు, ఆగస్టు 4)

గద్దిలూరు మార్కెట్ యార్డ్ డైరెక్టర్‌గా సోమవారం వినుకొండ మమత ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా ముండ్లపాడు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు బొమ్మినేని వెంకటేశ్వర్లు, మండ్లా రంగనాయకులు, శివపురం మురళీ కృష్ణ, దర్శి సుబ్బారావు, రఘుపతి గోపాల్, సాయిదయ్య, కందేరి నారాయణ తదితరులు వారిని కలిసి పూల మాలలతో ఘనంగా సత్కరించి అభనందనలు తెలియజేశారు.

# ఉలవపాడులో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం




(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, ఆగస్టు 4)

మండల కేంద్రమైన ఉలవపాడులో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సుపరిపాలనలో తొలి అడుగు ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం సోమవారం టిడిపి నాయకులు ఆధ్వర్యంలో పార్టీ కార్యకర్తలతో కలసి డోర్ టు డోర్ వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేసిన అభివృద్ధి సంక్షేమం పనుల గురించి ప్రజలకు వివరించడం జరిగింది. తల్లికి వందనం, దీపం 2 పథకం కింద ఏడాదికి మూడు సిలిండర్లు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని ప్రజలకు వివరించి కరపత్రాలు అందజేసి మీకు ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉలవపాడు గ్రామ టిడిపి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.